


తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక




హైదరాబాద్ సంపుటి:05 సంచిక :183 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజిలు : 12, వెల. 6రూ/ మంగళవారం- 06 - జనవరి - 2026

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం



- అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద ఘటన
- ఒక అనుమానితుడిని అదుపులోకి తీసుకున్న పోలీసులు
- ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయినట్లు గుర్తింపు
- ఘటన జరిగినప్పుడు వాన్స్ కుటుంబం ఇంట్లో లేదన్న అధికారులు

## అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళతాం

- ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మమతా బెనర్జీ మండిపాటు



ఢిల్లి : బంగాల్?లో జరుగుతున్న ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణపై మరోసారి తీవ్రస్థాయిలో మండిపడ్డారు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ. ప్రక్రియను అమానవీయ ప్రవర్తనగా అభివర్ణించిన ఆమె, దీనిపై కోర్టును ఆశ్రయిస్తానని స్పష్టం చేశారు. అధికారుల వేధింపులు, భయంతో అనేక మంది మరణించడంతో పాటు ఆస్పత్రి పాలవుతున్నట్లు చెప్పారు. దక్షిణ 24 పరగణాల జిల్లాలోని మురిగంగాలో వంతెన శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న ఆమె ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే, ఎస్?ఐఆర్?కు వ్యతిరేకంగా వ్యక్తిగతంగా పిటిషన్ దాఖలు చేస్తారా లేకా ప్రభుత్వ పరంగా అన్న విషయాన్ని మమతా బెనర్జీ వివరించలేదు. ప్రక్రియలో భాగంగా అనుసరిస్తున్న అమానవీయ ప్రవర్తన వల్ల అనేక మంది మరణిస్తున్నారు. దీనికి వ్యతిరేకంగా మంగళవారం న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తాం. అవసరమైతే సుప్రీం కోర్టుకు కూడా వెళ్లి సాధారణ పౌరురాలిగా వాదిస్తా. ఇంకా నేను శిక్షణ పొందిన న్యాయవాదిని కూడా. గంగాసాగర్ సేతు డిమాండ్ ఎన్నో ఏళ్లుగా ఉంది. ఈ క్రమంలోనే గంగసాగర్?, దాని పరిసర ప్రాంతాల అభివృద్ధికి శంకుస్థాపన చేయడం ఆనందంగా ఉంది. దీని టెండర్ ఎల్ అండ్ టీ సంస్థకు అప్పగించాం. ఈ రోజు శంకుస్థాపన చేశాం. వచ్చే 2-3 ఏళ్లలో ఈ వంతెన పూర్తి అవుతుందని ఆశిస్తున్నాం. ఈ అత్యాధునిక బ్రిడ్జికి సుమారు రూ. 1700 కోట్లు ఖర్చు అవుతుంది.

**మమతా బెనర్జీ, బంగాల్ ముఖ్యమంత్రి**

అనారోగ్యంతో ఉన్నవారు, వృద్ధులు తమ ఓటు హక్కును పొందేందుకు మిగతా..2లో

## నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు.. ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!

- అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ఒకవైపు ప్రశంసిస్తూనే మరోవైపు నుంచి చురకలు అంటించారు.
- మోదీ చాలా మంచి వ్యక్తి అని పొగుడ్తూనే.. తనకు నచ్చినట్లుగా చేయకపోతే సుంకాలు పెంచుతానని హెచ్చరించారు.
- నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు.. ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!



ఢిల్లి : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రధాని మోదీని ఒకవైపు ప్రశంసిస్తూనే మరోవైపు నుంచి చురకలు అంటించారు. మోదీ చాలా మంచి వ్యక్తి అని పొగుడ్తూనే.. తనకు నచ్చినట్లుగా చేయకపోతే సుంకాలు పెంచుతానని హెచ్చరించారు. వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురో విషయంలో చేపట్టబోయే చర్యల గురించి చెబుతున్న వేళ ట్రంప్ భారత్ గురించి కూడా ప్రస్తావించారు. రష్యా చమురు కొనుగోళ్లను భారత్ తగ్గించిందని.. తనను సంతోషపెట్టేందుకే భారత ప్రధాని మోదీ ఈ నిర్ణయం తీసుకున్నారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ తెలిపారు. " వాళ్లు నన్ను సంతోషపెట్టాలని భావించారు. ప్రధాని మోదీ చాలా మంచి వ్యక్తి. నేను సంతోషంగా లేనన్న విషయం ఆయనకు తెలుసు. నన్ను సంతోషపెట్టడం చాలా ముఖ్యం. రష్యాతో వారు వ్యాపారం కొనసాగిస్తే.. మిగతా..2లో

## ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు



- పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తుందని
- తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తెలిపారు. సుప్రీంకోర్టులో వాదనలు
- బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు.

# తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

- ప్రస్తుత కమిటీలను రద్దు చేసినట్టు ప్రకటించిన రామ్ తాళ్లూరి
- కొత్తగా అడ్‌హాక్ కమిటీల ఏర్పాటు
- త్వరలోనే శాశ్వత కమిటీలను ఏర్పాటు చేయనున్న జనసేన



హైదరాబాద్: తెలంగాణలో జనసేన పార్టీకి కొత్త ఊపిరి పోసేలా హైకమాండ్ కీలక నిర్ణయం తీసుకుంది. పార్టీ అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలోని జనసేన కమిటీలన్నిటినీ రద్దు చేస్తున్నట్టు పార్టీ ప్రధాన కార్యదర్శి రామ్ తాళ్లూరి అధికారికంగా ప్రకటించారు. ముఖ్యంగా జీహెచ్ఎంసీ, వీరమహిళ, మిగతా..2లో

## వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా

- తెలంగాణ జాగృతి త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందన్న కవిత
- వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా పోటీ చేస్తామని వెల్లడి
- తనది ఆస్తుల పంచాయితీ కాదని, ఆత్మగౌరవ పంచాయితీ అన్న కవిత



## పోలవరం-నల్లమల సాగర్‌పై సుప్రీంకోర్టులో వాదనలు



సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా అని ప్రశ్నించిన సీజేఐ

మధ్యంతర ఉపశమనం కల్పించాలని కోరిన తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీ

అమరావతి : పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. ఆంధ్రప్రదేశ్? ఉల్లంఘనలకు పాల్పడటానికి సిద్ధమైందనేది ఆరోపణ అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ పేర్కొన్నారు. తెలంగాణ తరపు న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సుప్రీంకోర్టు సూచనలు ఇచ్చింది. కమిటీ ఏర్పాటు చేశారని మీరే చెబుతున్నారని, మిగతా..2లో

## రూ.180 కోట్ల సైబర్ మోసాల నెట్‌వర్క్- ఛేదించిన దిల్లీ పోలీసులు



ముఠాతో సంబంధం ఉన్న ఇద్దరు వ్యక్తుల అరెస్ట్

ఢిల్లి : సైబర్ నేరాలపై ఉక్కుపాదం మోపుతూ దిల్లీ పోలీసులు శనివారం ఒక భారీ సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను ఛేదించారు. ఃఆపరేషన్ సై-హాక్ పేరుతో నిర్వహించిన ఈ ఆపరేషన్‌లో, నకిలీ కంపెనీలు, మ్యూల్ బ్యాంక్ ఖాతాల ద్వారా దేశవ్యాప్తంగా అక్రమ సొమ్మును చలామణి చేస్తున్న ఇద్దరు కీలక నిందితులను దిల్లీ జిల్లా సైబర్ క్రైమ్ పోలీసులు అరెస్ట్ చేశారు. ప్రాథమిక దర్యాప్తులో ఈ ముఠాకు సుమారు రూ.180 కోట్ల విలువైన 176 సైబర్ మోసాలతో సంబంధం ఉన్నట్లు తేలింది.

ఆపరేషన్ సై-హాక్ వ్యూహం

వ్యవస్థీకృత సైబర్ నేరాలను వేళ్లతో సహా పెకిలించడమే లక్ష్యంగా ఃఆపరేషన్ సై-హాక్ఃను ప్రారంభించినట్లు దిల్లీ డీసీపీ దేవేష్ కుమార్ మహ్లా తెలిపారు. సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్మును సేకరించడం, మిగతా..2లో


## జగన్ సర్కారు అక్రమాలను కాగ్ బట్టబయలు చేసింది



- నకిలీ బిల్లులు, అనధికార పెన్షన్లతో ఖజానాకు భారీ నష్టం జరిగిందని విమర్శ
- పీపీపీ విధానం, భోగాపురం ఎయిర్‌పోర్టుపై వైసీపీది క్రెడిట్ చోరీ యత్నమని ధ్వజం
- సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ కృషితోనే రాష్ట్రానికి కంపెనీలు క్యూ కడుతున్నాయని వెల్లడి

# తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషం కాదు సమైఖ్యత అవసరం

- గంగ-కావేరి కలవాలని, దేశంలో నీటి సమస్య పోవాలన్న సీఎం చంద్రబాబు
- ఐకమత్యంగా ఉంటేనే తెలుగువాళ్లు ప్రపంచంలో నెంబర్‌వన్ అవుతారని అభిప్రాయం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు



అమరావతి : గుంటూరులో నిర్వహిస్తున్న ప్రపంచ తెలుగు మహాసభల్లో సీఎం గోదావరి జలాల గురించి మాట్లాడారు. తెలుగువాళ్లు కలిసుంటే ఎన్నో సమస్యలు పరిష్కరించుకోవచ్చని సీఎం చంద్రబాబు తెలిపారు. ఎన్టీఆర్ హయాంలో ఉమ్మడి ఏపీలో పలు ప్రాజెక్టులు కట్టినట్లు వివరించారు. చంద్రబాబు నాయుడు హయాంలో తెలంగాణలో కల్వకుర్తి, ఏఎంఆర్, నెట్టెంపాడు పూర్తి చేశామని సీఎం గుర్తు చేశారు. భీమా ఎత్తిపోతల కూడా చంద్రబాబు హయాంలోనే పూర్తయిందని అన్నారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదు : గోదావరిపైనా ఉమ్మడి ఏపీలో అనేక ప్రాజెక్టులు కట్టామని, గతేడాది కృష్ణా, గోదావరి నుంచి 6 వేల టీఎంసీలు సముద్రంలోకి వెళ్లాయన్నారు. గోదావరి నీళ్లు వాడుకుంటే నేను ఎప్పుడూ అడ్డుచెప్పలేదన్నారు. విభజన తర్వాత కాళేశ్వరం కట్టినా గోదావరిలో చాలా నీళ్లున్నాయని అభ్యంతరం చెప్పలేదని సీఎం తెలిపారు. గోదావరిపై ఎన్ని ప్రాజెక్టులు కట్టినా ఫర్వాలేదని, రాష్ట్రానికి నీళ్లు వస్తాయని అనుకున్నానని సీఎం తెలిపారు. గడచిన 40 ఏళ్లుగా 3 వేల టీఎంసీలు మిగతా..2లో

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలన్న గవర్నర్

- టాప్ 100లో కేవలం రెండు విశ్వవిద్యాలయాలు మాత్రమే ఉండటంపై ఆందోళన
- విద్యార్థుల్లో సృజనాత్మక ఆలోచనలు రేకెత్తించేలా బోధన ఉండాలని సూచన
- రాష్ట్రంలో అక్షరాస్యత తక్కువగా ఉండటంపై దృష్టి సారించాలని పిలుపు




అమరావతి : జాతీయ స్థాయిలో విశ్వవిద్యాలయాల పనితీరును తెలిపే ఎన్ఐఆర్ఎఫ్ (ఎన్ఐఆర్ఎఫ్) ర్యాంకింగ్స్‌లో ఆంధ్రప్రదేశ్ వెనుకబడి ఉందని, ఈ పరిస్థితిని మెరుగుపరిచేందుకు వైస్ ఛాన్సలర్లు కృషి చేయాలని రాష్ట్ర గవర్నర్ ఎస్. అబ్దుల్ నజీర్ పిలుపునిచ్చారు. 2025 ర్యాంకింగ్స్ ప్రకారం రాష్ట్రంలోని 25 ప్రభుత్వ విశ్వవిద్యాలయాల్లో కేవలం ఆంధ్ర విశ్వవిద్యాలయం మాత్రమే టాప్-50లో, మిగతా..2లో

**మొదటి పేజి తరువాయి**

## ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకింగ్స్‌లో ఏపీ వర్సిటీల పనితీరు మెరుగుపడాలన్న గవర్నర్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం టాప్-100లో స్థానం సంపాదించాయని, ఇది ఆందోళన కలిగించే విషయమన్నారు. విజయవాడలోని నోవాటెల్ హొటల్‌లో పబ్లిక్ యూనివర్సిటీల వైస్ ఛాన్సలర్ల సమావేశానికి ఆయన అధ్యక్షత వహించి ప్రసంగించారు. ఈ సందర్భంగా గవర్నర్ నజీర్ మాట్లాడుతూ.. cమన విశ్వవిద్యాలయాలు విద్యా పరిపక్వతలో వివిధ దశల్లో ఉన్నాయి. ఈ ర్యాంకులు మన పనితీరును సమీక్షించుకుని, టాప్-100లో చోటు దక్కించుకోవడానికి ప్రయత్నించాల్సిన అవసరాన్ని గుర్తు చేస్తున్నాయిc అని అన్నారు. విద్యార్థులలో విమర్శనాత్మక ఆలోచన, నైతిక విలువలను పెంపొందించే వాతావరణాన్ని సృష్టించాలని, నాణ్యతను బయటి అవసరంగా కాకుండా సంస్థ అంతర్గత సంస్కృతిగా మార్చుకోవాలని సూచించారు. స్వామి వివేకానంద చెప్పినట్లుగా విద్య అంటే మెదడులో సమాచారం నింపడం కాదని, మనసును సరైన మార్గంలో తీర్చిదిద్దడమని గుర్తుచేశారు. పాఠాలను కంఠస్థం చేయించే పద్ధతికి స్వస్తి పలికి, విద్యార్థులు సృజనాత్మకంగా ఆలోచించేలా బోధన ఉండాలని స్పష్టం చేశారు. రాష్ట్రంలో ఉన్నత విద్య స్థూల ప్రవేశాల నిష్పత్తి (జీఈఆర్) 36.5గా ఉండి, జాతీయ సగటు (28.4) కన్నా మెరుగ్గా ఉండటం ప్రశంసనీయమని గవర్నర్ అన్నారు. అయితే, జాతీయ గణాంకాల నివేదిక ప్రకారం రాష్ట్ర అక్షరాస్యత శాతం జాతీయ సగటు కంటే తక్కువగా ఉందని, ముఖ్యంగా గ్రామీణ, గిరిజన ప్రాంతాల్లో అక్షరాస్యతను పెంచాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులు, తొలి తరం అభ్యర్థుల అవసరాలపై విశ్వవిద్యాలయాలు ప్రత్యేక దృష్టి పెట్టాలని కోరారు. డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం చెప్పినట్లుగా, విద్య అంతిమ లక్ష్యం నైపుణ్యం, నిపుణత కలిగిన మంచి మనుషులను తయారు చేయడమే. విశ్వవిద్యాలయాలు కేవలం బోధనా కేంద్రాలుగా కాకుండా, విజ్ఞానాన్ని సృష్టించే ఇంజిన్లుగా మారాలి. పరిశోధనలను ప్రోత్సహించడం ద్వారానే ఇది సాధ్యమవుతుంది అని గవర్నర్ పేర్కొన్నారు. పారదర్శకమైన నిర్ణయాలు, జవాబుదారీతనంతో విశ్వవిద్యాలయాల విశ్వసనీయతను కాపాడాలని వీసీలకు దిశానిర్దేశం చేశారు. cఆదర్శ ఉపాధ్యాయులు తమ విద్యార్థులకు వంతెనలుగా నిలిచి, భవిష్యత్తులో వారు సొంతంగా వంతెనలు నిర్మించుకునేలా ప్రోత్సహిస్తారుc అన్న నికోస్ కజాంత్జాకిస్ మాటలను గవర్నర్ ఈ సందర్భంగా ఉటంకించారు. ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు మానవ వనరుల బలోపేతంపై ఆధారపడి ఉందని, ఈ లక్ష్య సాధనలో విశ్వవిద్యాలయాలు కీలక పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు.

## అవసరమైతే సుప్రీంకోర్టుకైనా వెళతాం

తప్పనిసరిగా లైన్లలో నిలబడాల్సి వస్తుందని అన్నారు. ఈ క్రమంలోనే బీజేపీపై కూడా తీవ్ర విమర్శలు చేశారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో బంగాలీలో మాట్లాడుతున్న వలస కార్మికులపై దాడులు చేస్తూ హింసకు పాల్పడుతున్నట్లు ఆరోపించారు. తనను చంపినా సరే, బంగాలీలో మాట్లాడడాన్ని ఆపివేయనని స్పష్టం చేశారు. cఒకవేళ బీజేపీకి చెందిన నేతల తల్లిదండ్రుల వారి ఓటు హక్కును, గుర్తింపును పొందేందుకు ఇలా లైన్లలో నిలబడితే వారికి ఎలా ఉంటుంది? ఎస్?ఐర్? ప్రక్రియ మొదలైన నాటి నుంచి అనేక మంది భయంతో చనిపోతున్నారు. బీజేపీకి ఏ మతంపై కూడా నమ్మకం లేదు. అది కేవలం అబద్ధాలను ప్రచారం చేయడంపైనే నమ్మకం పెట్టుకుంది. ఎన్నికల ముందు వారు రూ. 10,000 ఇస్తారు. కానీ, ఎన్నికల ముగిసిన తర్వాత బుల్డోజర్లు తీసుకువస్తారు.c అని అన్నారు.

### బంగాల్‌లో నిలిపివేయాలని ఈసీకి విజ్ఞప్తి

అంతకుముందు ఎన్నికల సంఘంపై బంగాల్ సీఎం మమత బెనర్జీ తీవ్ర ఆరోపణలు చేశారు. ఏకపక్షంగా, లోపభూయిష్టంగా ఉన్న ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కసరత్తు ను బంగాల్‌లో నిలిపివేయాలని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్‌కుమార్‌కు విజ్ఞప్తిచేశారు. ప్రస్తుత రూపంలో సర్‌ను కొనసాగిస్తే అనేకమంది తమ ఓటుహక్కును కోల్పోతారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య పునాదులపై ఇదొక దాడిగా అభివర్ణించారు. ఈ మేరకు ఘాటైన పదజాలంతో సీఈసీకి లేఖ రాశారు. ఏమాత్రం ప్రణాళిక, సన్నద్ధత లేకుండా తాత్కాలిక పద్ధతుల్లో, తీవ్ర అవకతవకలతో, విధాన ఉల్లంఘనలతో సర్‌ను ఈసీ కొనసాగిస్తోందని విరుచుకుపడ్డారు. ఇప్పటికే రెండు లేఖలు రాసిన విషయాన్ని గుర్తుచేస్తూ క్షేత్రస్థాయిలో పరిస్థితులు నానాటికీ క్షణిస్తున్నాయని పేర్కొన్నారు. సరిదిద్దలేనంత నష్టం జరగడానికి ముందే ఈ కసరత్తును ఆపాలని విజ్ఞప్తి చేశారు. జాతీయ స్థాయిలో సర్ లక్ష్యలేమిటో తెలియని స్థితిలో ఈసీ ఉందని మమత విమర్శించారు. ఐటీ వ్యవస్థల్ని దుర్వినియోగం చేసి ఓటర్ల పేర్లను తొలగిస్తున్న దాఖలాలు ఉన్నాయని, దీనంతటికీ ఈసీయే జవాబుదారీ కావాలన్నారు.

## రూ.180 కోట్ల సైబర్ మోసాల నెట్‌వర్క్ ఛేదించిన దిల్లీ పోలీసులు

బదిలీ చేయడం, దాచిపెట్టడం లాంటి కార్యకలాపాలను అరికట్టడమే ఈ ఆపరేషన్ ముఖ్య ఉద్దేశ్యమని తెలిపారు.

### సైబర్ ఫ్రాడ్ నెట్‌వర్క్‌ను ఛేదించారిలా!

ఈ ఆపరేషన్ చేస్తున్నప్పుడు దిల్లీలోనే పలు అనుమానాస్పద బ్యాంక్ లావాదేవీలు పోలీసుల దృష్టికి వచ్చాయి. దీనిపై లోతుగా విచారణ జరపగా, ఒక ప్రైవేట్ బ్యాంకు ఖాతాలోకి సైబర్ మోసాల ద్వారా సంపాదించిన సొమ్ము క్రమం తప్పకుండా జమ అవుతున్నట్లు పోలీసులు గుర్తించారు. ఒక ప్రైవేట్ కంపెనీ పేరిట తెరిచిన ఈ ఖాతాను ఃమ్యూల్ అకౌంట్ః (నిధుల మళ్లింపు ఖాతా)గా వాడుతున్నట్లు తెలుసుకున్నారు. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు, నిందితులు మనీ లాండరింగ్ కోసం ఏకంగా 20 నకిలీ కంపెనీలను సృష్టించి, ఎలాంటి అనుమానం రాకుండా పలు దశల్లో నిధులను మళ్లించినట్లు గుర్తించారు.

### దేశవ్యాప్తంగా 176 కేసులు

దేశంలోని వివిధ రాష్ట్రాల్లో జరిగిన సైబర్ మోసాల సొమ్మును ఈ షెల్ కంపెనీల ద్వారా బదిలీ చేసేవారు. తద్వారా అసలు మూలాలను, ఖాతాదారులు (బెనిఫీషియరీ) వివరాలను గుర్తించడం కష్టతరం చేసేవారని పోలీసులు తెలిపారు. ఎన్?సీఆర్?పీ (నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్) డేటా విశ్లేషణ ప్రకారం, ఈ ఖాతాలకు 176 సైబర్ మోసాల కేసులతో సంబంధం ఉందని, వీటి విలువ సుమారు రూ.180 కోట్లు ఉంటుందని చతెలిపారు.

## నేను సంతోషంగా లేనని మోదీకి తెలుసు.. ప్రశంసిస్తూనే టారిఫ్‌లు పెంచుతానని హెచ్చరించిన ట్రంప్!

మనం చాలా వేగంగా టారిఫ్‌లు పెంచుతాం“ అని ట్రంప్ హెచ్చరించారు. దీనికి సంబంధించిన ఒక ఆడియా క్లిప్‌ను వైట్ హౌస్ ట్విట్టర్ (ఎక్స్) ఖాతాలో వెల్లడించింది. ప్రపంచ ఆర్థిక పరిస్థితులపై ట్రంప్ మాట్లాడుతూ.. రష్యా ఆర్థిక పరిస్థితి బాగోలేదని తెలిపారు. వెనెజువెలా ఆర్థిక వ్యవస్థ అయితే మరింత దయనీయంగా ఉందన్నారు. తాను చూసిన వాటిలో అత్యంత చెత్త ఆర్థిక వ్యవస్థ వెనెజువెలాదే అని పేర్కొన్నారు. కాగా, భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు జరుగుతున్న వేళ ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేయడం గమనార్హం. అయితే గతంలోనూ రష్యా చమురు కొనుగోళ్లను తగ్గిస్తామని ప్రధాని మోదీ తనతో చెప్పారని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రకటించిన సంగతి తెలిసిందే.

## అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ ఇంటి వద్ద దుండగుడి కలకలం

ఢిల్లీ : అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ నివాసం వద్ద సోమవారం తెల్లవారుజామున కలకలం రేగింది. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. సీక్రెట్ సర్వీస్, సిన్సినాటి పోలీసులు సంయుక్తంగా ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. వివరాల్లోకి వెళితే, ఒహాయో రాష్ట్రంలోని సిన్సినాటి నగరంలో సోమవారం అర్ధరాత్రి దాటాక సుమారు 12:15 గంటలకు జేడీ వాన్స్ నివాసం సమీపంలో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా పరుగెడుతున్నట్లు సీక్రెట్ సర్వీస్ సిబ్బంది గుర్తించారు. వెంటనే వారు స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు, ఇంటి కిటికీ అద్దాలు పగిలిపోయి ఉండటాన్ని గమనించారు. ఈ ఘటనకు సంబంధించి ఒక వ్యక్తిని అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. అయితే, ఈ ఘటన జరిగిన సమయంలో ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, ఆయన కుటుంబ సభ్యులు ఇంట్లో లేరని అధికారులు స్పష్టం చేశారు. సెలవుల అనంతరం ఆదివారమే ఆయన వాషింగ్టన్ డీసీకి బయలుదేరి వెళ్లినట్లు తెలిసింది. అదుపులోకి తీసుకున్న వ్యక్తి ఇంట్లోకి ప్రవేశించే ప్రయత్నం చేయలేదని ప్రాథమికంగా భావిస్తున్నారు. అతడు ఉపాధ్యక్షుడిని లక్ష్యంగా చేసుకుని ఈ చర్యకు పాల్పడ్డాడా అనే కోణంలో దర్యాప్తు కొనసాగుతోంది. ఈ ఘటనపై వైట్ హౌస్ లేదా సీక్రెట్ సర్వీస్ నుంచి ఇంకా ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు.

## తెలంగాణలో జనసేన కమిటీలన్నీ రద్దు

యువజన, విద్యార్థి విభాగాలకు చెందిన కమిటీలను పూర్తిగా తీసేసి, వాటి స్థానంలో తాత్కాలిక అడ్‌హాక్ కమిటీలను నియమించారు. ఈ అడ్‌హాక్ కమిటీలు మొత్తం 30 రోజుల పాటు పనిచేస్తాయి. ఈ కమిటీ సభ్యులు రాష్ట్రంలోని ప్రతి నియోజకవర్గం, గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 300 వార్డులకు వెళ్లి విస్తృతంగా పర్యటిస్తారు. అక్కడ చురుకైన కార్యకర్తలను గుర్తించి, ప్రతి వార్డు నుంచి కనీసం ఐదుగురు సభ్యుల జాబితాను సిద్ధం చేసి పార్టీ కార్యాలయానికి సమర్పిస్తారు. ఈ నివేదికల ఆధారంగా త్వరలోనే కొత్త శాశ్వత కమిటీలను ప్రకటించి, పార్టీని సంస్థాగతంగా మరింత పటిష్ఠం చేయనున్నారు. ఈ పునర్వ్యవస్థీకరణతో తెలంగాణలో జనసేనకు కొత్త జోష్ వచ్చి, క్షేత్రస్థాయిలో బలమైన నాయకత్వం ఏర్పడుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి. పవన్ నాయకత్వంలో పార్టీ మరింత చురుగ్గా ముందుకు సాగుతుందని కార్యకర్తలు అభిప్రాయపడుతున్నారు.

# తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషం కాదు - సమైఖ్యత అవసరం

**మొదటి పేజి తరువాయి**

గోదావరి నుంచి సముద్రంలోకి పోతున్నాయన్నారు. త్వరలో పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. కృష్ణా-గోదావరి నదుల అనుసంధానం జరుగుతుంది. ప్రపంచంలో తక్కువ నీటి వినియోగం చేసే దేశం మన భారతదేశమే. ఎన్నో ఏళ్లుగా పోరాడుతున్నా గంగా, కావేరి కలవాలి దేశంలో నీటి సమస్య పరిష్కారం కావాలి. ఏపీలో ఉండే నదులన్నీ అనుసంధానం కావాలి. తెలంగాణలో గోదావరి నీళ్లు కూడా వాడుకోవాల్సిన అవసరం ఉంటే వాడుకోవాలి. తెలుగు రాష్ట్రాల మధ్య విద్వేషాలు కాదు, సమైఖ్యత అవసరం. - సీఎం, చంద్రబాబు తెలుగువారంతా కలిసి ఉండాలన్న సీఎం : రెండు తెలుగు రాష్ట్రాలు ఒకరినొకరు అర్థం చేసుకుని కలిసి ముందుకెళ్లాల్సిన అవసరం ఉందని సీఎం చంద్రబాబు వివరించారు. ఎంతోమంది త్యాగాలు చేశారని, ఇది రాజకీయ వేదిక కాదని నీటి విషయంలో, సహకారంలో తెలుగువారంతా కలిసి ఉండాలని చంద్రబాబు అన్నారు. ప్రపంచంలో ఎక్కడ ఉన్నా మనల్ని గుర్తించే ఏకైక భాష తెలుగు భాష అని సీఎం కొనియాడారు.



### సాగునీటి ప్రాజెక్టుల బాట పట్టిన సీఎం - గడువులోగా నిర్మాణాల పూర్తిపై సమీక్ష

పోలవరం పురోగతి : మరోవైపు రాష్ట్రంలోని సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణ పనుల విషయం ముఖ్యమంత్రి చంద్రబాబు ఎప్పటికప్పుడు సమీక్షలు నిర్వహిస్తున్న విషయం విదితమే. ఈ క్రమంలోనే ఈ నెల 7న పోలవరం పర్యటనకు వెళ్లనున్నారు. ప్రాజెక్టు సందర్శన తో పాటు నిర్మాణ పనుల పురోగతి పైనా క్షేత్రస్థాయిలో సీఎం సమీక్షిస్తారు. అదే రోజు సాయంత్రం విజయవాడలో సిద్ధార్థ అకాడమీ గోల్డెన్ జూబ్లీ వేడుకల్లో సీఎం పాల్గొంటారు. తెలంగాణ సీఎం చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం : ఇదిలా ఉండగా మరోవైపు ఇటీవల తెలంగాణ ప్రయోజనాల కోసం కూటమి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ పనులు నిలిపివేసిందన్న తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను ఆంధ్రప్రదేశ్ సర్కార్ తప్పుబట్టింది. తన విన్నపం మేరకు, తనపై గౌరవంతో చంద్రబాబు రాయలసీమ లిఫ్ట్ నిలిపి వేశారని తెలంగాణ సీఎం రేవంత్ చేసిన వ్యాఖ్యలు అసంబద్ధం అని తెలిపిన సంగతి తెలిసిందే. జగన్ హయాంలో ఎటువంటి అనుమతులు లేకుండా నాటి ప్రభుత్వం రాయలసీమ లిఫ్ట్ ప్రాజెక్టును చేపట్టిందని వెల్లడించింది. సీమకు రోజుకు 3 టీఎంసీల నీరు అంటూ భారీ ప్రకటనలతో అనుమతులు లేకుండా జగన్ పనులు చేపట్టారని, నాటి సీఎం జగన్ ప్రచారంతో రాయలసీమ లిఫ్ట్ పై తెలంగాణ ప్రభుత్వం కోర్టులో కేసులు వేసిన విషయాన్ని గుర్తు చేసింది.

# పోలవరం-నల్లమల సాగర్‌పై సుప్రీంకోర్టులో వాదనలు

**మొదటి పేజి తరువాయి**

అన్ని విషయాలపై నివేదిక ఇవ్వనీయండని కోరింది. ఈ క్రమంలోనే సివిల్ సూట్‌లో జోక్యం చేసుకుని నిలుపుదల చేసే అధికారం సుప్రీంకోర్టుకు ఉందా? అని సీజేఐ ప్రశ్నించారు. ఈ సందర్భంగా తమకు మధ్యంతర ఉపశమనం కల్పించాలని సింఘ్వీ కోరారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదన్న సీజేఐ : ఆంధ్రప్రదేశ్? ప్రభుత్వం వరద జలాలే వాడుకుంటామని చెబుతోందని సింఘ్వీ అన్నారు. కేటాయింపులకు విరుద్ధంగా నీటి వినియోగం సాధ్యపడదని, ఇందుకు సంబంధించి అనేక విషయాలు ముడిపడి ఉంటాయని పేర్కొన్నారు. విభజన తర్వాత కొత్తగా ఏర్పడిన రాష్ట్రం తెలంగాణ అని, అక్కడ ప్రాజెక్టులు అన్నీ ఇప్పుడు నిర్మాణంలో ఉన్నాయని తెలిపారు. పిటిషన్ దాఖలు తర్వాత కేంద్రం కమిటీని నియమించిందని సింఘ్వీ వాదనలు వినిపించారు. ఏపీ కేవలం ప్రాజెక్టు నివేదిక కోసమే టెండర్లు పిలవాలని చూస్తోందని సీజేఐ అన్నారు. జాతీయ ప్రాజెక్టుల విషయంలో కేంద్రానికి న్యాయ పరిధి ఉంటుందన్నారు. మధ్యవర్తిత్వం ద్వారా ఎందుకు పరిష్కరించుకోకూడదని సీజేఐ సూచించారు. సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన : సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గి ఆంధ్రప్రదేశ్ తరఫున వాదనలు వినిపించారు. ఈ క్రమంలో ముకుల్? మాట్లాడుతూ భవిష్యత్తులో చేపట్టే ప్రాజెక్టు నివేదికపై అభ్యంతరం ఏంటని ప్రశ్నించారు. నా ఇల్లు - నేను కట్టుకోవాలనుకుంటే మీకు అభ్యంతరం ఏంటి అని అడిగారు. నా భూభాగంలో చేపట్టే ప్రాజెక్టు నివేదిక తయారు చేసుకుంటే అభ్యంతరం ఎందుకో? సీమలో కరవు ప్రాంతానికి నీటిని తీసుకెళ్లడానికే ప్రాజెక్టు ప్రతిపాదన. ఎక్కడా ఏ ఉత్తర్వులు, తీర్పులు ఉల్లంఘనలు ఈ ప్రాజెక్టులో లేవు అని రోహత్గి వాదించారు. పరివాహక ప్రాంత రాష్ట్రాల అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోవాలని ఈ సందర్భంగా సీజేఐ సూచించారు. తదుపరి విచారణ ఈ నెల 12కు వాయిదా : అయితే, ఈ ప్రాజెక్టు వల్ల ఏ ఒక్క రాష్ట్రానికి నష్టం జరగదని ముకుల్ రోహత్గి వాదించారు. తెలంగాణ మాత్రం గోదావరిపై వందల ప్రాజెక్టుల నిర్మిస్తోందని ఏపీ తరఫున మరొక న్యాయవాది జగదీప్ గుప్తా వాదనలు వినిపించారు. ఇరు వాదనలు విన్న సుప్రీంకోర్టు తదుపరి విచారణను ఈ నెల 12కు వాయిదా వేసింది. అందరి అభిప్రాయాలతోనే తదుపరి విచారణ కొనసాగిస్తామని సీజేఐ వెల్లడించారు.

### బనకచర్లకు బదులు ఃపోలవరం-నల్లమలసాగర్ః ప్రాజెక్టు - రూ.58 వేల కోట్లతో నిర్మాణం!

నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనే ప్రణాళిక : పోలవరం-బనకచర్ల ప్రాజెక్టు స్థానంలో పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానం చేపట్టేందుకు రంగం సిద్ధమవుతోన్న



సంగతి తెలిసిందే. ఇలాంటి కొత్త ప్రతిపాదనకు రాష్ట్ర ప్రభుత్వం తుది రూపు ఇస్తోందని ఇంతకుముందే వెల్లడించింది. ఇందులో భాగంగా తొలుత బొల్లాపల్లి జలాశయానికి నీళ్లు తీసుకెళ్లి అక్కడి నుంచి వెలిగొండ ప్రాజెక్టులో భాగంగా నిర్మిస్తున్న నల్లమలసాగర్ జలాశయానికి గోదావరి నీళ్లు తరలించాలనే ప్రణాళికను చేసిన సంగతి తెలిసిందే. అవసరమైతే సోమశిలకూ ఈ జలాలు మళ్లిస్తారని సంబంధిత అధికారులు గతంలోనే తెలిపారు. తొలుత ఈ ప్రాజెక్టును చేపట్టి తదుపరి దశలో బనకచర్లకు మళ్లించాలని రాష్ట్ర ప్రభుత్వం దాదాపు తుది అంచనాకు వచ్చింది. అందుకే గత ప్రాజెక్టు డీపీఆర్ తయారీకి పిలిచిన టెండర్లను జలవనరుల శాఖ తాజాగా రద్దు చేసింది. కొత్తగా పోలవరం-నల్లమలసాగర్ అనుసంధానం పేరుతోనే డీపీఆర్ తయారీకి టెండర్లు పిలవనున్నారు.

# వ్యక్తిగా వెళుతున్నా... రాజకీయ శక్తిగా తిరిగి వస్తా

**మొదటి పేజి తరువాయి**

హైదరాబాద్: తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత కొత్త పార్టీపై కీలక ప్రకటన చేశారు. తన సంస్థ త్వరలోనే రాజకీయ పార్టీగా అవతరిస్తుందని, అందరూ తనను ఆశీర్వదించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. శాసనమండలిలో ఆమె మాట్లాడుతూ, తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారబోతోందని, రాబోయే ఎన్నికల్లో తప్పకుండా పోటీ చేస్తామని ప్రకటించారు. కచ్చితంగా గొప్ప రాజకీయ శక్తిగా ఎదుగుతానని ఆమె ధీమా వ్యక్తం చేశారు. cవ్యక్తిగా సభ నుంచి వెళుతున్నా.. రాజకీయ శక్తిగా తిరిగి వస్తా అని కవిత ప్రతిజ్ఞ చేశారు. ఉద్యమ ద్రోహులకు బీఆర్ఎస్ రాజకీయ పునరావాస కేంద్రంగా మారిందని ఆమె ఆరోపించారు. రాష్ట్రంలో ఒక కొత్త రాజకీయ వేదిక రాబోతుందని, విద్యార్థులు, నిరుద్యోగులు, అన్ని వర్గాల కోసం తాను పనిచేస్తానని హామీ ఇచ్చారు. cఅవమాన భారంతో పుట్టింటి నుంచి అన్ని బంధనాలు తెంచుకుని మీకోసం వస్తున్నా.. ఆశీర్వదించండి. తెలంగాణ జాగృతి రాజకీయ పార్టీగా మారుతుందిc అని ఆమె పేర్కొన్నారు. సభ నుంచి బయటకు వచ్చాక కవిత మీడియాతో మాట్లాడారు. ఉద్యమకారుల కోసం, వారి ఆశయాల కోసం తెలంగాణ జాగృతి పార్టీ పనిచేస్తుందని అన్నారు. ఉద్యమకారులను, అమరవీరుల కుటుంబాలను తెలంగాణ జాగృతిలోకి ఆహ్వానిస్తున్నానని ఆమె అన్నారు. అవినీతి, రైతుల మీద కేసులు, బీఆర్ఎస్ సొంత నాయకులపై కేసులు, ఇంకా మరెన్నో బీఆర్ఎస్‌లో జరిగిన అక్రమాల గురించి తాను అధినాయకత్వం దృష్టికి తీసుకువెళ్లినా పట్టించుకోలేదని అన్నారు. ఈరోజు కుట్రదారులు, తెలంగాణ ద్రోహులు గెలిచారని మండిపడ్డారు. కానీ బీఆర్ఎస్ కోసం కడుపు కట్టుకుని పని చేసిన ఏ నాయకుడు ఉండలేకపోయారని అన్నారు. తాను ఊరుకునే వ్యక్తిని కాదని, కొట్లాడే ఆడబిడ్డనని అన్నారు. నాడు బీఆర్ఎస్ పార్టీ చేసిన అన్యాయాన్ని నేడు



కాంగ్రెస్ కూడా కొనసాగిస్తోందని ఆరోపించారు. అందుకే తెలంగాణలో ఒక రాజకీయ వేదిక అవసరమని, తెలంగాణ జాగృతి ఆ ఖాళీని పూర్తి చేస్తుందని అన్నారు. ఒక ఆడబిడ్డగా మీ ముందుకు వస్తున్న తనను ఆదరించమని ఆమె కోరారు. ఎప్పుడైనా కొత్త రాజకీయ శక్తి వస్తున్నప్పుడు ఇష్టారీతిన ఆరోపణలు చేయడం సహజమే అన్నారు. తాను బీఆర్ఎస్‌లో వాటాలు కుదరక బయటకు వచ్చానని కాంగ్రెస్ అంటోందని, తనతో కాంగ్రెస్ మాట్లాడుతోందని బీఆర్ఎస్ చెబుతోందని, కానీ ఆ వాదనల్లో వాస్తవం లేదని అన్నారు. తనకు దైవభీతి ఎక్కువ అని, లక్ష్మీనరసింహస్వామి మీద ప్రమాణం చేసి చెబుతున్నానని, తనది ఆస్తుల పంచాయితీ కాదని, రాజకీయ పంచాయితీ అని అన్నారు. తాను బీసీల గురించి, అవినీతి గురించి మాట్లాడానని గుర్తు చేశారు. మండలి ఛైర్మన్ తన రాజీనామాను ఆమోదిస్తే ప్రజల కోసం పూర్తిగా పోరాడతానని అన్నారు.

### ఏపీ ప్రాజెక్టులపై మంత్రి ఉత్తమ్ సంచలన వ్యాఖ్యలు

హైదరాబాద్, జనవరి 5 : ఏపీ ప్రాజెక్టులపై తెలంగాణ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి (వీఱఅఱర్‌వతీ ఖ్రుఎ ఖబఝుతీ =వ౦౦౧) సంచలన వ్యాఖ్యలు చేశారు. పోలవరం- నల్లమల్ల సాగర్ ప్రాజెక్టులను తాము అన్ని ఫోరమ్‌లలో వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావు చూపిస్తున్న లేఖ ఈ ప్రాజెక్టులకు సంబంధించినది కాదని క్లారిటీ ఇచ్చారు. పోలవరం-నల్లమల్ల ఇంటర్ స్టేట్ రూల్స్‌కు వ్యతిరేకమని జీఆర్ఎంబీకి తామే లేఖ రాశామని ప్రస్తావించారు. తమ అభిప్రాయాన్ని జీఆర్ఎంబీ కూడా సమర్థించిందని గుర్తుచేశారు. ఇవాళ(సోమవారం) అసెంబ్లీ మీడియా పాయింట్‌లో చిట్ చాట్ చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. పోలవరం- నల్లమల్ల ప్రాజెక్టును మహారాష్ట్ర, కర్ణాటక కూడా వ్యతిరేకిస్తున్నాయని తెలిపారు. సుప్రీంకోర్టులో తెలంగాణ వాదనలను బలంగా వినిపించాలని న్యాయవాది అభిషేక్ సింఘ్వీకి సూచించామని పేర్కొన్నారు. ఈ కేసును వచ్చే సోమవారానికి సుప్రీంకోర్టు వాయిదా వేసిందని తెలిపారు. రిట్ పిటిషన్‌లో కాదని.. సూట్ పిటిషన్‌లో రావాలని తమకు సుప్రీంకోర్టు సూచించిందని అన్నారు. ఈ కేసులో స్టే ఇవ్వాలని సుప్రీంకోర్టును వచ్చే సోమవారం కోరుతామని తెలిపారు. వచ్చే విచారణకు తాను కూడా ప్రత్యక్షంగా హాజరవుతానని స్పష్టం చేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. ఒకటి, రెండు రోజుల్లో మరోసారి న్యాయవాదులతో సమావేశం అవుతామని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాకే రాయలసీమ ఎత్తిపోతల పథకం నిలిపివేశారని స్పష్టం చేశారు. గతంలో ఈ పథకం ఆగిపోయి ఉంటే బీఆర్ఎస్ ప్రభుత్వం ఎందుకు చెప్పలేదని ప్రశ్నల వర్షం కురిపించారు. తమ ఒత్తిడి వల్లే ఏపీ ప్రభుత్వం రాయలసీమ ఎత్తిపోతల పథకం పనులు ఆపేసిందని తేల్చిచెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కృష్ణ-గోదావరి జలాల్లో తెలివి ఎక్కువ.. పని తక్కువ అని చెప్పుకొచ్చారు. అతి తెలివితో బీఆర్ఎస్ తెలంగాణకు భారీ నష్టం చేసిందని ధ్వజమెత్తారు. కేసీఆర్ హయాంలో పాలమూరు - రంగారెడ్డిని జూరాల నుంచి శ్రీశైలానికి మార్చి, తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు కాళేశ్వరాన్ని మార్చి భారీ నష్టం చేశారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు.

# జగన్ సర్కారు అక్రమాలను కాగ్ బట్టబయలు చేసింది

**మొదటి పేజి తరువాయి**

అమరావతి : దేశంలోకి వచ్చిన పెట్టుబడులను ఆకర్షించడంలో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంలో నిలవడం రాష్ట్రానికి గర్వకారణమని ప్రభుత్వ విప్, టీడీపీ ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. అదే సమయంలో, గత వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని తీవ్ర ఆర్థిక సంక్షోభంలోకి నెట్టిందని, కాగ్ నివేదిక ఈ అక్రమాలను బట్టబయలు చేసిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. సోమవారం నాడు మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కూటమి ప్రభుత్వంపై విశ్వాసంతోనే ప్రపంచ దిగ్గజ కంపెనీలు రాష్ట్రానికి తరలివస్తున్నాయని తెలిపారు.


### కాగ్ నివేదికతో అక్రమాలు బట్టబయలు

గత ప్రభుత్వంలో జరిగిన ఆర్థిక అవకతవకలపై కాగ్ ఇచ్చిన నివేదికను జగన్ ఓసారి చదువుకోవాలని వెంకట్రావు హితవు పలికారు. cసీఎఫ్ఎంఎస్‌లో డూప్లికేట్ బిల్లులను గుర్తించే వ్యవస్థ లేకపోవడంతో 1,41,917 బిల్లులకు అదనంగా రూ.968 కోట్లు చెల్లించారు. ఎలాంటి లిమిట్ చెక్ లేకుండా 2,545 మందికి అనధికారికంగా పెన్షన్లు చెల్లించి రూ.218.15 కోట్ల నష్టం చేకూర్చారు. పీడీ అకౌంట్ల నుంచి అధికారులకు తెలియకుండానే రూ.71,568 కోట్లు లాప్స్ చేశారు. రాష్ట్ర రెవెన్యూ లోటు రూ.13,899 కోట్ల నుంచి రూ.43,487 కోట్లకు, ఆర్థిక లోటు రూ.52,508 కోట్లకు పెరిగిందని కాగ్ తేల్చింది. అప్పులు తెచ్చి అభివృద్ధికి ఖర్చు చేసింది కేవలం రూ.7,244 కోట్లే. దీనిపై జగన్ సమాధానం చెప్పాలిc అని ఆయన డిమాండ్ చేశారు.

పీపీపీ, భోగాపురంపై ఎదురుదాడి

రాష్ట్రంలో పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీల ఏర్పాటును వ్యతిరేకిస్తున్న వైసీపీపై ఆయన మండిపడ్డారు. దేశంలోని పంజాబ్, బెంగాల్, యూపీ, గుజరాత్ వంటి రాష్ట్రాలు పీపీపీ విధానంలో మెడికల్ కాలేజీలను అభివృద్ధి చేస్తుంటే, ఇక్కడ మాత్రం వైసీపీ నేతలు డ్రామాలు ఆడుతున్నారని విమర్శించారు. cరుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టే బదులు, సలహాదారులకు రూ.680 కోట్లు పెట్టే బదులు రెండు మెడికల్ కాలేజీలు పూర్తి చేయొచ్చు. పీపీపీ విధానంపై నాతో బహిరంగ చర్చకు వైసీపీ నేతలు సిద్ధమా అని సవాల్ విసిరారు. ఇక భోగాపురం ఎయిర్‌పోర్టు విషయంలో వైసీపీ క్రెడిట్ చోరీకి పాల్పడుతోందని, ఐదేళ్లు నిర్మాణాన్ని గాలికి వదిలేసి ఇప్పుడు తమ ఖాతాలో వేసుకునే ప్రయత్నం చేస్తోందని దుయ్యబట్టారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతోనే పనులు వేగవంతమై ట్రయల్ రన్ విజయవంతమైందని ఆయన స్పష్టం చేశారు.

పెట్టుబడులకు స్వర్గధామం ఏపీ



బ్యాంక్ ఆఫ్ బరోడా-సీఎంఈఐ తాజాగా విడుదల చేసిన నివేదిక ప్రకారం, గడిచిన 9 నెలల్లో దేశానికి వచ్చిన మొత్తం పెట్టుబడులలో 25.3 శాతం వాటాతో ఏపీ మొదటి స్థానంలో నిలిచిందని వెంకట్రావు హర్షం వ్యక్తం చేశారు. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ అవిశ్రాంత శ్రమ వల్లే ఫార్చ్యూన్ 500 కంపెనీలు సైతం రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్నాయి. మా హయాంలో గన్నవరంలో నిర్మాణం పూర్తి చేసుకున్న అశోక్ లే ల్యాండ్ కంపెనీ, వైసీపీ ప్రభుత్వ విధానాల వల్ల ఉత్పత్తి ప్రారంభించలేదు. ఇప్పుడు మా ప్రభుత్వం రాగానే విశ్వాసంతో ఉత్పత్తి మొదలుపెట్టింది. మేధా టవర్స్‌లో మంత్రి లోకేశ్ మరిన్ని ఐటీ కంపెనీలను ప్రారంభించారు. కానీ, రాష్ట్రానికి మంచి జరగడం వైసీపీకి ఇష్టం లేదుc అని ఆయన అన్నారు.

## మచాడో అధ్యక్ష కలకు అడ్డుపడిన ‘నోబెల్’.. ట్రంప్ నిర్ణయానికి కారణమిదేనా..?

వెనెజువెలా అధ్యక్షుడు నికోలస్ మదురోను అమెరికా నిర్బంధించగానే ప్రతిపక్ష నేత మారియా కొరీనా మచాడో చేసిన ప్రకటన ఆసక్తి కలిగించింది. ‘ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తోన్న స్వేచ్ఛ లభించింది. దేశాన్ని తిరిగి నిర్మిస్తాం’ అంటూ అధికారం అందుకునేందుకు సిద్ధమనే సంకేతాలు పంపించారామె. కానీ, ఆమె కలలను ట్రంప్ కల్లలు చేశారు. అధ్యక్ష బాధ్యతలను మచాడోకు అప్పగించేందుకు విముఖత వ్యక్తం చేశారు. దేశంలో ఆమెకు సరైన మద్దతు లేదని ట్రంప్ చెప్పినప్పటికీ.. అసలు కారణం మచాడో అందుకున్న ‘నోబెల్ బహుమతే’ అనే ప్రచారం జరుగుతోంది. దీనిపై వాషింగ్టన్ పోస్ట్ ప్రచురించిన కథనం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. గతేడాది నోబెల్ కమిటీ మచాడోకు శాంతి బహుమతి ప్రకటించిన సంగతి తెలిసిందే. దాన్ని ఆమె అంగీకరించడం ట్రంప్‌నకు కోపం తెప్పించిందని వైట్‌హౌస్ వర్గాలు వెల్లడించినట్లు ఆ కథనం పేర్కొంది. “ఆ బహుమతిని స్వీకరించడమే ఆమె చేసిన పాపం. నోబెల్ కమిటీ ప్రకటించగానే ఆమె దాన్ని తిరస్కరించాల్సింది. ఆ పురస్కారానికి ట్రంప్ మాత్రమే అర్హుడని చెప్పాల్సింది. అలా చేసుంటే ఈ రోజు కచ్చితంగా వెనెజువెలా అధ్యక్షురాలు అయ్యేవారు” అని సదరు వర్గాలు చెప్పినట్లు తెలుస్తోంది.

మాట వినకుంటే మదురో కంటే ఘోరమైన గతి.. వెనెజువెలా తాత్కాలిక అధ్యక్షురాలికి ట్రంప్ వార్నింగ్

వెనెజువెలా అధ్యక్ష బాధ్యతలను తాత్కాలికంగా ఉపాధ్యక్షురాలు డెల్సీ రోడ్రిగ్జ్‌కు అప్పగించిన సంగతి తెలిసిందే. ఇందుకు అమెరికా కూడా సుముఖత వ్యక్తం చేసింది. “ప్రస్తుతం ఉన్న పరిస్థితుల్లో వెనెజువెలా బాధ్యతలను వేరేవారికి అప్పగించే ఛాన్స్ తీసుకోం. అది ఆ దేశ ప్రజలకు మంచిది కాదు” అని ట్రంప్ వెల్లడించారు. చమురు పరిశ్రమలోని రిపబ్లికన్లతో, వాల్‌స్ట్రీట్‌తోనూ ఆమెకు మంచి సంబంధాలే ఉన్నట్లు సమాచారం. దీనినిబట్టి వెనెజువెలా అధ్యక్షురాలిగా డెల్సీ కొనసాగే అవకాశం ఉన్నట్లు వార్తలు వచ్చాయి. అయితే, మదురో నిర్బంధాన్ని వ్యతిరేకిస్తూ ఆమె చేసిన ప్రకటన అమెరికా అధ్యక్షుడిని అసహనానికి గురిచేసింది.

### ఉపాధి హామీ పనులను ప్రారంభించిన

## సర్పంచ్ కట్కూరి రాధిక శ్రీనివాస్



**అక్షర విజేత, గణపురం:** గణపురం మండల కేంద్రంలో వలసలు నివారించేందుకు ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పనులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కట్కూరి రాధిక-శ్రీనివాస్,ఉప సర్పంచ్ ఓరుగంటి కృష అన్నారు. మండల కేంద్రంలో ఫీల్డ్ ఛానల్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ పనులకు సకాలంలో వచ్చి కొలతల ప్రకారం ఉపాధి హామీ కూలీలు ఉపాధిపనులు చేయాలన్నారు. ఉపాధి హామీ కూలీలు ఐరిష్ విధానంతో కూలీలకుహాజరు వేయడం జరుగుతుందని ప్రతిరోజు రెండుసార్లుహాజరు ఉంటుందని, తెలిపారు. ఉపాధి పనిచేసే వారికి ప్రతిరోజు కనీస వేతనం 307 రూపాయలు కూలి పడే విధంగా చూడాలని ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీదేవి కి సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజేందర్,ఈసీ రాజు,టెక్నికల్ అసిస్టెంట్ సంపత్, రైతులుసిరిగినేని బాబురావు , తడక సాంబయ్య ,వైనాల వెంకటేశ్వర్లుయువజన నాయకులు మచ్చిక రక్షత్,శివ , రావుల సురేష్ పాల్గొన్నారు.

## గణపురం గ్రామపంచాయతీ

## సర్పంచ్ వార్డు మెంబర్ల సమావేశం





**అక్షర విజేత,గణపురం:** గణపురం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ పరిధిలోని సర్పంచ్,ఉప సర్పంచ్, వార్డు మెంబర్ల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో గణపురం మండల కేంద్రంలోని నూతనంగా ఎన్నికైన వార్డ్ మెంబర్ల సమస్యలను గ్రామపంచాయతీ సర్పంచ్, ఉప సర్పంచ్, కార్యదర్శి ఆధ్వర్యంలో వార్డు మెంబర్లు వారి వార్డులో ఉన్నటువంటి పారిశుద్ధ్య, నీటి, విద్యుత్తు ముఖ్యంగా కోతుల బెడదకు సంబంధించిన సమస్యలను వివరించడం జరిగింది. వార్డు మెంబర్ల సమస్యలు విన్న సర్పంచ్ కార్యదర్శి తమ యొక్క వార్డులో ఉన్నసమస్యలను త్వరితగతిన పారిశుద్ధ్య పనులను చేయించి గ్రామాభివృద్ధికి తోడ్పడతామని తెలిపారు. అదేవిధంగా 14వ వార్డుకు చెందినవార్డ్ మెంబర్ తమకు ప్రతినెల అందించే రేషన్ బియ్యాన్ని ఒక డీలర్ ని ఏర్పాటు చేసి అందించాలనితమ వార్డు మెంబర్ల సమక్షంలో సర్పంచిని కోరడం జరిగింది.

## ముడుమాల్ విద్యార్థిని సైక్లింగ్ పోటీలకు ఎంపిక




**అక్షర విజేత కృష్ణ :** గత నెల డిసెంబర్ లో 8,9 తేదీ ల లో మేడ్చల్ లో జరిగిన రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్ ఫెడరేషన్ సైక్లింగ్ పోటీలలో నారాయణపేట జిల్లా కృష్ణా మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ముడుమాలకు చెందిన 9వ తరగతి విద్యార్థిని అండర్ 19 విభాగంలో పాల్గొని అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచి జాతీయ స్థాయి లో ఈనెల 10వ తేదీన జార?ండ్లో జరిగే జాతీయస్థాయికి ఎంపికైనట్లు పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు నిజాముద్దీన్ తెలిపారు.

## కేటీఆర్ పర్యటన వివరాలను

## వెల్లడించిన బి ఆర్ ఎస్ పార్టీ నగర శాఖ

బి.ఆర్.ఎస్ పార్టీ ఖమ్మం నగర అధ్యక్షుడు, పగడాల నాగరాజు




**అక్షర విజేత ఖమ్మం:** మాజీ మంత్రి,బి.ఆర్.ఎస్ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారక రామారావు ఖమ్మం జిల్లాలో నూతనంగా ఎన్నికైన పార్టీ సర్పంచులను సన్మానించేందుకు ఖమ్మం జిల్లాకు విచ్చేస్తున్న సందర్భంగా, వారికి ఘన స్వాగతం పలికేందుకు మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించబడుతుంది. ఈ ర్యాలీకి సంబంధించి, ఉదయం 10:00 గంటలకు మీ స్వంత బైక్‌లతోరాపర్తి నగర్ ఆంజనేయ స్వామి గుడి బైపాస్ వద్దకు చేరుకోవలసిందిగా కోరడమైనది.అక్కడి నుండి కొత్త బస్టాండ్ మీదుగా ఉ ఎన్ ఎస్ పి క్యాంపు గుండా ఉ బి ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం వరకు మోటార్ సైకిల్ ర్యాలీగా రావడం జరుగుతుంది. కావున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొనిబైక్ ర్యాలీని సన్మాన కార్యక్రమాన్ని సమావేశాన్నిజయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడమైనది.

## 7న కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయాలని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పిలుపు







**నూతన సంవత్సరం పోరాటాల నామసంవత్సరం ఉ కాంగ్రెస్ వైఫల్య పాలనపై బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం : మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్.**

**అక్షర విజేత ఖమ్మం:** మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారి నివాసంలో ఖమ్మం పార్టీ ప్రతినిధులతో నిర్వహించిన సన్నాహక సమావేశంలో మాట్లాడుతూ పాలమూరుఉరంగారెడ్డి పేరుతో తెలంగాణ ప్రయోజనాలను నిర్వీర్యం చేస్తూ కాంగ్రెస్ నీళ్ల కుట్ర ఉ ప్రజాక్షేత్రంలో ఎండగట్టేది బీఆర్ఎస్. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ అజాగ్రత్త ఉ త్వరలోనే నీళ్ల ఉద్యమంగా మారడం ఖాయం. "సీతారామ నీళ్లతో కడుగుతా" అని గెలిచిన ఖమ్మం నాయకుడు ఇప్పటికైనా సమాధానం చెప్పాలి. రైతులకు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు ఉ కేసీఆర్ హెచ్చరికలు అక్షరాలా నిజమవుతున్నాయి. ఈ నూతన సంవత్సరం పోరాటాల నామసంవత్సరంగా తెలంగాణ రాజకీయాల్లో నిలవనుందని మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. కేవలం ఒక్క రోజు కేసీఆర్ ప్రెస్ నోట్ విడుదల చేయగానే కాంగ్రెస్ పార్టీ నాయకుల గుండెల్లో భయం మొదలవడం వారి వైఫల్య పాలనకు నిదర్శనమని ఆయన అన్నారు. కేసీఆర్ అధికారంలో ఉన్న సమయంలో తెలంగాణలో ప్రతి ఇంచుకు నీళ్లు అందించిన చరిత్ర ఉందని, అలాంటి స్ఫూర్తితో పాలన చేసి చూపించమంటే అధికార కాంగ్రెస్ పార్టీకి చేతకావడం లేదని విమర్శించారు. రానున్న ప్రతి ఎన్నికలో గ్రామ పంచాయతీ ఎన్నికల మాదిరిగానే బీఆర్ఎస్ ఘన విజయాలు సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నీళ్ల ఉద్యమం ప్రారంభమైందని ప్రకటించిన అజయ్ కుమార్, పాలమూరుఉరంగారెడ్డి ప్రాజెక్టు పేరుతో తెలంగాణ ప్రయోజనాలను నిర్వీర్యం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాన్ని ప్రజాక్షేత్రంలో ఎండగట్టే బాధ్యత బీఆర్ఎస్ పార్టీదేనని స్పష్టం చేశారు. కేసీఆర్ పూర్తి చేసిన పనులపై పంపులను ఆన్ చేసి సీతారామ ప్రాజెక్టు నీళ్లను రాజకీయ ప్రచారానికి వాడుకుంటూ, తదుపరి పనులను మాత్రం ముందుకు సాగనీయకపోవడం కాంగ్రెస్ నిర్లక్ష్యానికి పరాకాష్ట అన్నారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అజాగ్రత్త త్వరలోనే ఉద్యమంగా మారడం ఖాయమని హెచ్చరించారు. ఖమ్మం నియోజకవర్గంలో ఎన్నికల సమయంలో "సీతారామ ప్రాజెక్టు నీళ్లతో కడుగుతా" అని హామీ ఇచ్చి గెలిచిన నాయకుడు, ఇప్పటికైనా ఆ మాటకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రైతులకు యూరియా కోసం పడుతున్న ఇబ్బందులు చూస్తుంటే, కాంగ్రెస్ పాలనపై కేసీఆర్ ముందే చేసిన హెచ్చరికలు నిజమవుతున్నాయని అన్నారు. కేసీఆర్ నాయకత్వంలోని బీఆర్ఎస్ పాలనే తెలంగాణకు శ్రీరామరక్ష అని, కాంగ్రెస్ వైఫల్య పాలన చూస్తుంటే ప్రతి తెలంగాణ బిడ్డకు అర్థమవుతోందన్నారు. అధికార ఆశతో బీఆర్ఎస్‌ను ద్రోహం చేసి కాంగ్రెస్‌లోకి వెళ్లిన నాయకుల పరిస్థితి నేడు వర్ణరహితంగా మారిందని వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో పువ్వాడ అజయ్ కుమార్ సామాజిక బాధ్యతగా భావించి అన్ని వర్గాలకు మేలు చేసే ఉద్దేశంతో పొందిన పదవులను మరిచిపోయిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతున్నారని అన్నారు. రఘునాథపాలెం మండలంలో సర్పంచులు, వార్డు మెంబర్లను అధికార పార్టీలోకి ఒత్తిడి చేసిన ప్రయత్నాలు విఫలమయ్యాయని, ఇప్పుడు అదే తరహా ప్రయత్నాలు కార్పొరేషన్ స్థాయిలో జరుగుతున్నాయని విమర్శించారు. ఎన్ని ఒత్తిడులు వచ్చినా ప్రజల పక్షన నిలబడి ప్రజా ప్రతినిధులతో కలిసి పోరాడేందుకు తాను సిద్ధంగా ఉంటానని అజయ్ కుమార్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ రాష్ట్రవ్యాప్తంగా బీఆర్ఎస్ మద్దతుతో గెలిచిన సర్పంచులు, వార్డు మెంబర్లను సత్కరిస్తూ జిల్లా పర్యటనలు చేస్తున్న నేపథ్యంలో, ఉమ్మడి జిల్లాలో గెలుపొందిన అభ్యర్థులను సత్కరించే కార్యక్రమంలో భాగంగా ఈ నెల 7వ తేదీ ఉదయం 10 గంటలకు కేటీఆర్ గారు జిల్లాకు రానున్నారని తెలిపారు.జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో నూతనంగా గెలిచిన ఉమ్మడి జిల్లా సర్పంచులు, వార్డు మెంబర్లను ఘనంగా సత్కరిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు జిల్లా పార్టీ కార్యాలయానికి పెద్ద ఎత్తున పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో కార్పొరేటర్లు, నగర పార్టీ అధ్యక్షుడు పగడాల నాగరాజు,మండల అధ్యక్షుడు వీరునాయక్,మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, సీనియర్ నాయకులు రాజేసీ కృష్ణ, ఫ్లోర్ లీడర్ కర్ణాటి కృష్ణ,డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మక్బూల్,మాజీ సొసైటీ చైర్మన్ బి.రెడ్డి నాగచంద్ర రెడ్డి,మాజీ జిల్లా గ్రంథలయ చైర్మన్ ఖమర్,మాజీ సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్,జిల్లా మైనారిటీ అధ్యక్షుడు తాజుద్దీన్, మహిళా నాయకురాలు కొల్లు పద్మ, మెంతుల శ్రీశైలం,ఉద్యమ నాయకులు రామ్మూర్తి,సర్పంచ్లు నాయకులు బత్తుల మురళి, గుత్తా రవి, రామారావు,ప్రదీప్, కోటేశ్వరరావు,వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## కామ్రేడ్ నారాయణకు జోహార్లు.....



**అక్షర విజేత బెల్లంపల్లి :** సింగరేణి యజమాన్యం కార్మిక వ్యతిరేక విధానాలను నిరసిస్తూ జరిగిన అనేక ఉద్యమాలకు నాయకత్వం వహించిన కామ్రేడ్ కే నారాయణ ఈ మధ్యకాలంలో అనారోగ్యానికి గురై మరణించారు. భారత కమ్యూనిస్టు పార్టీ నాయకులు సింగరేణి కాల్స్ వర్కర్స్ యూనియన్ సీనియర్ నాయకులు కామ్రేడ్ కే నారాయణ తన చిన్నతనం నుంచే బెల్లంపల్లి ప్రాంతంలో నాటి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట నాయకులు కామ్రేడ్ బాశెట్టి గంగారం, పోతుగంటి పోశెట్టి,కామ్రేడ్ గుండ మల్లేష్ నాయకత్వంలో జరిగిన అనేక పోరాటాల వారసత్వంగా పనిచేస్తూ అంచలంచలుగా ఎదిగి సింగరేణి కాల్స్ వర్కర్స్ యూనియన్ కేంద్ర కౌన్సిల్ సభ్యునిగా భారత కమ్యూనిస్టు పార్టీ జిల్లా సమితి సభ్యులుగా అనేక సంవత్సరాలుగా బయట వహిస్తూ పార్టీ ఎదుగుదలకు ఎంతగానో కృషి చేసిన ఒక్క క్రమశిక్షణ కలిగిన కామ్రేడ్ బెల్లంపల్లి ఏరియా వర్క్ షాప్ కు ఫిట్ సెక్రటరీగా సుమారుగా 30 సంవత్సరాలు ఏకాదటిగా పనిచేసి కార్మికుల సమస్యల పరిష్కారంలో అలుపెరుగని పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ కే నారాయణ గారు గతంలో కాంట్రాక్టు లేబర్ ను క్యాజువల్ లేబర్ ను పర్మనెంట్ చేసే విషయంలో ఏరియా వర్క్ షాప్ టింబర్ యార్డ్ ఎవ్లుషన్ బిల్డింగ్ డిపార్ట్మెంట్ పనిచేసిన కాంటాక్ట్ కార్మికులను పెర్మనెంట్ చేసే విషయంలో జరిగిన ఉద్యమాలకు నాయకత్వం వహించారు అలాగే బెల్లంపల్లిలో జరిగిన ప్రజా ఆందోళన పోరాటాల్లో అగ్రభాగాన పాల్గొన్నారు పోలీసు లాక్ అభ్యర్థులకు వ్యతిరేకంగా జంట హత్యలకు వ్యతిరేకంగా పౌర హక్కుల పరిరక్షణకై జరిగిన ఉద్యమాల్లో చురుకైన పాత్ర నిర్వహించారు 1978 సంవత్సరంలో శ్యామ్మోహన్రావు పర్సనల్ ఆఫీసర్ కుమారుడైన రఘుచే హత్యగావించబడ్డ రాజేశ్వరి అనే మహిళాపై అత్యకు వ్యతిరేకంగా జరిగిన ఉద్యమానికి లో పాల్గొన్నారు. భూ అక్రమన పోరాటాలకు నాయకత్వం వహించారు.

## పెన్షనర్ల అరెస్టులు శోచనీయం

**పెన్షనర్ల బకాయిలు సత్వరం చెల్లించాలి.**

**ఎస్ జి పి ఏ టి డిమాండ్**

**అక్షర విజేత ఖమ్మం:** 2024 మార్చి తరువాత ఉద్యోగవిరమణ చేసిన పెన్షనర్లు తమ బకాయిలకోసం ఉద్యమం చేస్తుండగా వారిని అరెస్టులు చేయటం శోచనీయం, వారిని బేషరతుగా విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘం(ఎస్జిపిఏటి)అధ్యక్షులు అర్విణి రాజేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి యంవినరసింగరావు, అదనపు ప్రధాన కార్యదర్శి వి రామమనోహర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు పరిశపుల్లయ్య, ప్రధానకార్యదర్శి రవికుమార్ నేడొక ప్రకటనలో డిమాండ్ చేసారు. 2024 మార్చ్ తర్వాత రిటైర్ అయిన పెన్షనర్లు తమ బకాయిలు కోసం చేస్తున్న ఉద్యమానికి ఎస్ జి పి ఏ టీ పూర్తి సంఫీ భావం ప్రకటిస్తున్నదని, వారికి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాల్సిన బకాయిలు సత్వరమే చెల్లించాలని తమ సంఘం డిమాండ్ చేస్తున్నట్లు నాయకులు తెలిపారు. ఈ సందర్భం గా గత రాత్రి నుండి పోలీసులు ముఖ్యకార్యకర్తలను పోలీసు స్టేషన్ లకు పిలిపించి చలో అసెంబ్లీ కార్యక్రమానికి వెళ్లోద్దని కౌన్సిలింగ్ చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఎస్ జి పి ఏ టి రాష్ట్ర కార్యదర్శి వి. చక్రపాణి (కరీంనగర్),కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి. సత్యనారాయణ లను నిన్న రాత్రి పోలీస్ స్టేషన్ కు పిలిపించారని,సూర్యపేట జిల్లా కార్యకర్త సుభానీని ససూర్యాపేట పోలీస్ స్టేషన్ లోనే ఉంచటాన్ని ఎస్జిపిఏటి గర్హిస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల సంఘంనాయకులు రాజేంద్రబాబు, నరసింగరావు, రామమనోహర్, పరిశపుల్లయ్య, రవికుమార్ లు తెలిపారు. తక్షణమే పెన్షనర్ల జేఏసి నాయకులతో చర్చించి పెన్షనర్ల బకాయిల చెల్లింపు సమస్యకు పరిష్కారం చేయాలని, అదేసమయంలో పెన్షనర్ల ఇతర సమస్యలు పరిష్కరించాలని తాము కోరుతున్నట్లు అర్విణి రాజేంద్ర బాబు, ఎంవినర్సింగరావు,విరామమనోహర్, పరిశపుల్లయ్య, రాయలరవికుమార్ లు సంయుక్త ప్రకటనలో కోరారు.

## సురక్షితమైన ప్రాంతంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మించాలి



**అక్షర విజేత బెల్లంపల్లి :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను సురక్షతమైన ప్రాంతంలో నిర్మించాలని ఉప జిల్లా పాలనాధికారి కార్మిక సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు.టి ఎన్ టి యు సి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మణి రామ్ సింగ్ మాట్లాడుతూ బెల్లంపల్లి పట్టణం లోని ఇంటిగ్రేటెడ్ స్కూలుకు అన్నిటికీ అనుకూలంగా నాలుగు వరుసల జాతీయ రహదారిని ఆనుకొని, కన్నాల గ్రామపంచాయతీ సమీపంలో ఉన్న సర్వే నంబర్ 60,112,142,143,144 లలో వందల ఎకరాల ప్రభుత్వ భూమి కలవు రియల్ ఎస్టేట్ భూమాఫియా ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆయా పార్టీలలో చేరి, కబ్జాలు చేసే దళారులు, బడా వ్యాపారస్తులు, ప్రభుత్వ భూమిని కబ్జా చేస్తున్నారు. పైన పేర్కొన్న స్థలంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ ను ఏర్పాటు చేయాకుండా శాంతి ఖని, 85,డీప్,65,డీప్, సింగరేణి భూమిని కేటాయించారు శాంతిఖని గని లాంగ్ వాల్ మైన్, ఓపెన్ కాస్ట్ విస్తీర్ణ కోసం ప్రయత్నిస్తున్నది. ప్రజాభిప్రాయ సేకరణ కూడా చేసింది. ఈ లీజు భూమిని బెల్లంపల్లిలోని లీజు భూములతో పాటు ప్రభుత్వానికి అప్పగించలేదు. ఇక్కడ నిర్మించడం ద్వారా భవిష్యత్తులో కోట్లాది రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అవుతాయి. ఈ వార్త విని ఇక్కడ కూడా చోటమోట నాయకులు భూములు కబ్జా చేస్తూ చిన్నచిన్న గదులు నిర్మించి మున్సిపల్ నెంబర్లు కూడా తీసుకొని విక్రయిస్తున్నారు. ఈ భూముల కబ్జాను సింగరేణి యాజమాన్యం కానీ, ప్రభుత్వ రెవెన్యూ యంత్రాంగం కానీ, మున్సిపల్ అధికారులు గాని పట్టించుకోవడం లేదు. కోట్లాది రూపాల విలువ చేసే భూములు కబ్జా అవుతున్న మూగ, చెవిటి, గుడ్డి వాళ్ళలా ప్రభుత్వ అధికారుల పనితీరు ఉండగా మరోవైపు అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తీర్ణ పేరుతో చిరు వ్యాపారస్తులు రోజు రూపాయి, రూపాయి కూడా గట్టి కుటుంబాలు అతి కష్టం తమ కుటుంబాలను పోషించుకుంటున్నాయి. అటువంటి చిరు వ్యాపారులను విధ్వంసం చేసి, అభివృద్ధి అంటున్నారు. సింగరేణి లక్షల కోట్లు లాభాలు అర్జించింది కానీ ఈ ప్రాంతం అభివృద్ధికి నోచుకోలేదు అటువంటిది అభివృద్ధి పేరుతో రోడ్ల విస్తీరించి ఉన్న ఉపాధి కూడగొట్టి అభివృద్ధి అంటే ఎలా, అభివృద్ధి అంటే పదిమందికి ఉపాధి కల్పించాలి విధ్వంసం అభివృద్ధి కాదు. పైన పేర్కొన్న అన్ని విషయాలలో పట్ల కుల కుశంగా పరిశీలించి విచారించి తగు చర్యలు తీసుకొని ప్రభుత్వ భూములను కాపాడాలని, కబ్జాదారుల పాట్ల కఠినంగా వ్యవహరించాలని ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణాన్ని 363, జాతీయ రహదారి ని ఆనుకొని ఉన్న ప్రభుత్వ భూమిలో కేటాయించి నిర్మించాలని అలాగే ఎర్రకుంట చెరువు పునరుద్ధరణ పనులను పర్యవేక్షించి చర్యలు తీసుకోవాల్సిందిగా కార్మిక సంఘాల ఐక్యవేదిక సంబంధిత అధికారులను అలాగే నియోజకవర్గ శాసనసభ్యులకు విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో టి. మణి రామ్ సింగ్, ఎం డి. చాంద్ పాషా, అంబాల మహేందర్, బొల్లు మల్లయ్య, గైన తిరుపతి, శంకర్, సునీత తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా దామోదర్ శర్మ జయంతి వేడుకలు



**అక్షర విజేత ఇల్లంతకుంట:** అబశ్రీశ్రీ మండల కేంద్రానికి చెందిన ప్రముఖ పురోహితుడు కీర్తిశేషుడు మూగు దామోదర శర్మ 75వ జయంతిని పురస్కరించుకొని ఇల్లంతకుంట మండల కేంద్రంలో పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. తన కుమారుడు ఉపసర్పంచ్ ముగురాజ శర్మ నేతృత్వంలో ఇల్లంతకుంట గాంధీ సమీపంలో ఉచిత శుద్ధ జల ప్లాంట్ ఆవిష్కరించారు. అదేవిధంగా ఎల్లమ్మ ఆలయంలో గ్రామస్తులకు మండల ప్రజలకు అన్నదాన ప్రసాదన్న వితరణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు రాజకీయ నాయకులు, మాజీ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, మాది జెడ్పీ వైస్ చైర్మన్ సిద్ధం వేణు, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, వార్డు సభ్యులు, టిఆర్ఎస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు పల్లె నరసింహారెడ్డి, ఒగ్గు నరసయ్య యాదవ్, తో పాటుగా మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మాజీ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.

## గౌడ సంఘం ఆధ్వర్యంలో

## పాలకవర్గానికి ఘన సన్మానం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండల కేంద్రంలో గ్రామపంచాయతీ నూతన పాలకవర్గానికి గౌడ సంఘం అధ్యయనంలో శ్రీ రేణుకా మాత ఆలయంలో సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు అబశ్రీశ్రీ,ఈ సందర్భంగా సర్పంచ్ మామిడి రాజు, ఉప సర్పంచ్ మూగురాజు శర్మలతో పాటుగా, పదిమంది వార్డు సభ్యులకు శాలువాతో సత్కరించి ఘనంగా గౌడ సంఘం అధ్యక్షుడు రాజయ్య సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలపై అవగాహన కార్యక్రమం

## మాగనూరు ఎస్ఐ అశోక్ బాబు




**అక్షర విజేత కృష్ణ :** జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలు౼2026 సందర్భంగా మాగనూరు మండల కేంద్రంలో రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులతో కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలకు రోడ్డు భద్రతా నియమాలపై సందేశం అందించారు. ఈ కార్యక్రమంలో నారాయణపేట మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీమతి దీప్తి గౌడ్ పాల్గొని రోడ్డు భద్రతా నియమాల ప్రాధాన్యతను వివరించారు. ఈ సందర్భంగా మాగనూరు ఎస్ఐ అశోక్ బాబు మాట్లాడుతూ వాహనం నడిపేటప్పుడు మొబైల్ ఫోన్ మాట్లాడకూడదని, అధిక వేగంతో వాహనం నడపకూడదని, ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు నడిపే వారు సీట్ బెల్ట్ తప్పనిసరిగా పెట్టుకోవాలని సూచించారు. అలాగే మద్యం సేవించి వాహనం నడపడం ప్రాణాలకు ప్రమాదకరమని హెచ్చరించారు రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తే ప్రమాదాలను నివారించవచ్చని, ప్రతి ఒక్కరూ నిబంధనలు గౌరవించి క్షేమంగా గమ్యాన్ని చేరుకోవాలని ఎస్ఐ తెలిపారు ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ దీప్తి గౌడ్ మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటించి రోడ్డు ప్రమాదాలను అరికట్టడంలో పోలీసులకు సహకరించాలని వారు కోరారు.

# ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలి





## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

## సిబ్బంది హాజరు బయో మెట్రిక్ విధానంలో నమోదు చేయాలి.

## పభుత్వ కార్యక్రమాల అమలుపై జిల్లా అధికారులతో సమీక్షంచిన జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:** ఫ్లాగ్ షిప్ కార్యక్రమాల వివరాలను రెగ్యులర్ గా అప్ డేట్ చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రభుత్వ కార్యక్రమాల అమలుపై అదనపు కలెక్టర్ లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి జిల్లా అధికారులతో సమీక్షించారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న గ్యారెంటీ పథకాలు, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ధాన్యం కొనుగోలు మొదలైన వివిధ కార్యక్రమాల అమలు వివరాలను అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా నిర్ణీత గూగుల్ షీట్ ప్రొఫార్మలో ప్రతి శుక్రవారం అప్ డేట్ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులను జనవరి 9 వరకు డిస్పోజ్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రతి దరఖాస్తును అటెండ్ చేయాలని, మన పరిధిలో లేని దరఖాస్తులను సంబంధిత కార్యాలయాలకు బదిలీ చేయాలని, నిబంధనల ప్రకారం చేయలేని దరఖాస్తులను కారణాలు తెలుపుతూ తిరస్కరించాలని, ఎట్టి పరిస్థితుల్లో దరఖాస్తులు పెండింగ్ పెట్టవద్దని కలెక్టర్ అన్నారు. సర్వే ల్యాండ్ రికార్డ్స్ 31 పెండింగ్ ప్రజావాణి దరఖాస్తులు ఉండటం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రజా ప్రతినిధులు పంపే దరఖాస్తులను ప్రాధాన్యత క్రమంలో క్లియర్ చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రభుత్వ ఉద్యోగుల హాజరు బయోమెట్రిక్ విధానంలో తప్పని సరిగా నమోదు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఎస్ఎస్సీ క్వార్టర్స్ స్థితిగతులపై నివేదిక అందించాలని అన్నారు. అంబేద్కర్ నాలెడ్జ్ సెంటర్ ఏర్పాటుకు అనువైన స్థలాన్ని గుర్తించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. విద్యుత్ లైన్ తరలింపు కోసం డీడీ చెల్లించినా కూడా పనులు ప్రారంభం కావడం లేదని, విద్యుత్ శాఖ అధికారులు పనులు వేగవంతం చేయాలని అన్నారు. చింతకానిలో నర్సింగ్ కళాశాల ఏర్పాటుకు 3 ఎకరాల స్థలం గుర్తించాలని అన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డీఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ_. శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.



# యూరియా కొరతకు బాధ్యులు ఎవరు

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** యూరియా కొరతతో రైతులు పడుతున్న అవస్థలను చూసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకులు సిగ్గుతో తలదించుకోవాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోకల వెంకటేశ్వర్లు అన్నారు. రైతు ప్రభుత్వం అంటూ గొప్పలు చెప్పుకునే పాలకులు, నేడు రైతులు యూరియా కోసం పడుతున్న కష్టాలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. శుక్రవారం గరిడేపల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ, గత వానాకాలం సీజన్‌లో కూడా రైతులు యూరియా కోసం రోజుల తరబడి తిరగాల్సి వచ్చిందని, గంటల తరబడి క్యూలైన్లలో నిలబడినా సరిపడా యూరియా దొరకలేదని గుర్తు చేశారు. చివరకు రైతులు రోడ్లపైకి వచ్చి ధర్నాలు, రాస్తారోకోలు చేయాల్సి వచ్చిందని తెలిపారు. ఈ యాసంగి సీజన్‌కు అయినా సరిపడా యూరియా నిల్వలు ముందుగానే సిద్ధం చేయాల్సిన ప్రభుత్వాలు, ఎలాంటి ప్రణాళికలు లేకుండా మళ్లీ అదే పరిస్థితిని తీసుకువచ్చాయని ఆరోపించారు. ఒక్కో రైతు ఒక ఎకరం సాగు చేయడానికి 20 నుంచి 30 వేల రూపాయలు ఖర్చు చేస్తే, అవసరమైన సమయంలో యూరియా వేయలేక పంట ఎదగక పొలాలు అలాగే నిలిచిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపడా యూరియా అందించడం ప్రభుత్వ బాధ్యత కాదా? అని ఆయన ప్రశ్నించారు. కేవలం ఎన్నికల సమయంలోనే రైతులు పాలకులకు గుర్తొస్తారని, 'రైతే రాజు' అంటూ మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేయడం పరిపాటిగా మారిందని విమర్శించారు. బ్లాక్ మార్కెట్‌లో అధిక ధరలకు యూరియా కొనాల్సిన దుస్థితి రైతులకు వచ్చిందని, దీనికి పూర్తిగా ప్రభుత్వ వైఫల్యమే కారణమని అన్నారు. ఇప్పటికైనా పాలకులు మాయమాటలు మానేసి వెంటనే స్పందించి, రైతుల ఉసురు తగలక ముందే సరిపడా యూరియాను సరఫరా చేసి రైతులను ఆదుకోవాలని పోకల వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు.

# సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం

## గరిడేపల్లి మండలంలో ఘనంగా వేడుకలు

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యపేట జిల్లా :** సంఘ సంస్కర్త శ్రీమతి సావిత్రిబాయి పూలే 195వ జయంతి (అంతర్జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవం) సందర్భంగా గరిడేపల్లి మండలంలోని జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్లో మహిళా ఉపాధ్యాయులకు ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మండల విద్యాధికారి శ్రీ పానుగోతు చత్రు నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించగా, గరిడేపల్లి గ్రామ సర్పంచి శ్రీమతి మేకపోతుల వెంకటమ్మ చంద్రయ్య ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విద్యా రంగంలో మహిళా ఉపాధ్యాయుల సేవలు అమూల్యమైనవని, విద్యార్థుల భవిష్యత్తు రూపకల్పనలో వారి పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలల్లో సేవలందిస్తున్న మహిళా ఉపాధ్యాయులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. సన్మానం పొందిన ఉపాధ్యాయులు: వై. నర్స కుమారి (పొనుగోడు), హైమావతి (గరిడేపల్లి), జి. సునీల రాణి (గరిడేపల్లి), ఏ. అమలారాణి (గానుగబండ), సీహెచ్. శాంతి ప్రియ (గడ్డిపల్లి), బి. రమ (గరిడేపల్లి), ఆర్. రాజ్యలక్ష్మి (రాయినిగూడెం), వి. విజయలక్ష్మి (కట్టవారి గూడెం), ఎం. సుజాత (కాల్వపల్లి), వై. సునీత (పొరెడ్డిగూడెం), జి. విజయలక్ష్మి (కల్మల్ చెరువు), బి. లావణ్య (కుతుబ్ షాపురం), జి. శిరీష (గడ్డిపల్లి), డి. కవిత (వెంకట్రాంపురం). ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు ఎం. సువర్ణ, డి. నాగమణి, జె. సాయిలు, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సీఆర్పీలు అశోక్ కుమార్, ఉమా తదితరులు పాల్గొన్నారు.




# సేంద్రియ వ్యవసాయంతో నేలసారం పెరుగుతుంది

## ఉ నార్మ్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** నేలసారాన్ని పెంపొందించుకోవాలంటే సేంద్రియ వ్యవసాయ పద్ధతులను తప్పనిసరిగా అనుసరించాలని నేషనల్ అకాడమీ ఆఫ్ అగ్రికల్చరల్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ (నార్మ్), రాజేంద్రనగర్, హైదరాబాద్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్ అన్నారు సోమవారం కేవీకేఉ గరిడేపల్లి మండల పరిధిలోని గడ్డిపల్లిలో షెడ్యూల్డ్ కులాల రైతుల కోసం నిర్వహించిన ఐదు రోజుల సేంద్రియ వ్యవసాయ నైపుణ్య శిక్షణ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రసాయన ఎరువుల అధిక వినియోగం వల్ల నేలలో సేంద్రియ కార్బన్ శాతం తగ్గి, నేల జీవశక్తి దెబ్బతింటోందని తెలిపారు. సేంద్రియ వ్యవసాయ విధానాలు అవలంబించడం ద్వారా నేల ఆరోగ్యం మెరుగుపడటమే కాకుండా, పర్యావరణ పరిరక్షణకు కూడా తోడ్పడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో భాగంగా ఎంపిక చేసిన రైతులకు శిక్షణ మాన్యువల్ కిట్, జీవ ఎరువులు, పప్పు పిండి, బెల్లం, వేస్ట్ డీకంపోజర్ వంటి సేంద్రియ ఇన్‌పుట్‌లను పంపిణీ చేశారు. అనంతరం నార్మ్ ప్రిన్సిపల్ శాస్త్రవేత్త మరియు కార్యక్రమ సంచాలకులు డా. యం. బాలకృష్ణన్ మాట్లాడుతూ, సేంద్రియ వ్యవసాయ ప్రత్యేకతలు, తక్కువ ఖర్చుతో సాగు చేసే విధానాలు, అలాగే సేంద్రియ ఉత్పత్తుల ద్వారా ఆర్థిక లాభాలు మరియు స్వయం ఉపాధి అవకాశాలపై రైతులకు అవగాహన కల్పించారు. కేవీకే గడ్డిపల్లి ఇన్‌చార్జి కార్యక్రమ సమన్వయకర్త శ్రీ డి. నరేష్ మాట్లాడుతూ, రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకం వల్ల నేల గుల్లబారడం, నీటి నిల్వ సామర్థ్యం తగ్గడం, సూక్ష్మజీవుల సంఖ్య తగ్గడం వంటి సమస్యలు ఏర్పడుతున్నాయని తెలిపారు. రైతులు సేంద్రియ వ్యవసాయ పద్ధతులను అవలంబించి నేల ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నార్మ్ డైరెక్టర్ డా. గోపాల్ లాల్, ప్రిన్సిపల్ శాస్త్రవేత్త డా. యం. బాలకృష్ణన్, కేవీకే శాస్త్రవేత్తలు డి. నరేష్, సి.హెచ్. నరేష్, ఎ. కిరణ్, డి. ఆదర్శ్, డా. పి. అక్షత్ సాయి, ఎన్. సుగంధి తదితరులు పాల్గొన్నారు. సుమారు 50 మంది రైతులు హాజరయ్యారు.




# చిన్నంబావి మండల అధికారులను కలిసిన చిన్నమారు గ్రామ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్

## ఉప సర్పంచ్ పింజరి భాష



**అక్షర విజేత,చిన్నంబావి :** చిన్నంబావి మండల పరిధిలోని చిన్నమారుర్ గ్రామ పంచాయితీ నూతన సర్పంచ్ మద్దూరి శంకర్, ఉప సర్పంచ్ పింజరి భాష, మరియు వార్డు మెంబర్లు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిసి చిన్నంబావి మండల తహసిల్దారు, మరియు యం పి డి ఓ ను మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. చిన్నమారుర్ గ్రామ సర్పంచ్ మద్దూరి శంకర్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా తమ వంతు సహాయ సహసాకారాలు అందించాలని గ్రామంలోని సమస్యలను మీ దృష్టికి తీసుకువస్తే వాటిని తీర్చాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రభుత్వ పరంగా మా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మద్దిలేటి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు గూడెపు శివారెడ్డి, గుండ వెంకటస్వామి, దాడి శివరాం రెడ్డి, వార్డు మెంబర్ కళావతి, గొల్ల మద్దిలేటి, మద్దూరి రాజు, మద్దూరి చిన్న రాముడు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# నూతన పాలకవర్గనికి సన్మాన కార్యక్రమం



**అక్షర విజేత ఇల్లంతకుంట:** మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హెచ్ఎం బోయిని తిరుపతి ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయగా ఎంఈఓ శ్రీనివాస్ పాల్గొని నూతనంగా ఎన్నికైన సర్పంచ్ గన్నేరం వసంత నర్సయ్య,ఉపసర్పంచ్ ఎలావెని రమేష్ , వార్డు సభ్యులు లకు ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన పాలకవర్గం పాఠశాలకు, విద్యార్థులకు ఏ విధమైన అవసరాలు ఉన్న సహాయ సహకారాలు అందించాలని కోరారు, ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ తిరుపతి,పాఠశాల అమ్మ ఆదర్శ కమిటీ,ఉపాధ్యాయులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు,తదితరులు, పాల్గొన్నారు.

# జిల్లా సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షలుగాఎం నవీన్ జనరల్ సెక్రటరీగా ఆర్,వెంకటేశ్వర్!!






**అక్షర విజేత, శివంపేట :** మెదక్ జిల్లాలోని ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సర్పంచ్ లా సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన జిల్లా సర్పంచుల కార్యవర్గం ఏర్పాటు చేశారు. జిల్లా అధ్యక్షులుగా ఆవుల గోపాల్, ఉపాధ్యక్షులుగా ఏం నవీన్ పెద్ద గొట్టిముక్కులసర్పంచ్, జిల్లా జనరల్ సెక్రటరీగా శివంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ ఎన్నికైనారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిన్ రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షులు మైపాల్ రెడ్డి, ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షులు నవీన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

# గారకుంటతండా గ్రామపంచాయతీ పాలకవర్గానికి ఘన సన్మానం



## ప్రజల ఆశయాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాలి: గ్రామ పెద్దలు



**అక్షర విజేత గాడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలం గారకుంటతండా గ్రామపంచాయతీలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులకు గురువారం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని గౌరవ బాలు తండ్రి చంద్రు కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ బాణావత్ అరుణఉరమేష్, ఉపసర్పంచ్ గుగులోతు గౌతమిఉసుధాకర్‌తో పాటు వార్డు సభ్యులు గుగులోతు జాన్సి, గుగులోతు బూలీ, బాణావత్ జలీల్, బాణావత్ జయరాం లను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో గుగులోతు బాలుఉవాలి, గుగులోతు మోతిలాల్, హేమ్లా నాయక్, సుమన్ నాయక్, రాజు నాయక్, బాబా నాయక్, సాయి నాయక్, గ్రామ పెద్దలు సురభి సైదులు, బాణావత్ మీసాల సైదా, నేనావత్ సైదా, శ్రీరాములు, దశరథ్, దీప్లా తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేస్తూ, నూతన గ్రామపంచాయతీ పాలకవర్గం ప్రజల మనోభావాలకు అనుగుణంగా పనిచేసి గ్రామ అభివృద్ధికి కృషి చేయాలని గ్రామ పెద్దలు సూచించారు. ముఖ్యంగా యువతకు మంచి భవిష్యత్తు దిశగా అవకాశాలు కల్పించాలని, అణగారిన వర్గాలు, పేద ప్రజలు, రైతులు, వృద్ధులు, మహిళలు, వితంతువులు, వికలాంగులకు ప్రభుత్వ పథకాలు అందేలా చూడాలని కోరారు. ప్రజల విశ్వాసాన్ని చూరగొనే విధంగా పాలన సాగించాలని అభిప్రాయపడ్డారు.

# కల్మల్ చెరువులో వెలుగుల పండుగ

## సర్పంచ్ హామీ మేరకు గ్రామంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

**అక్షర విజేత గరిడేపల్లి సూర్యాపేట జిల్లా :** గరిడేపల్లి మండలం కల్మల్ చెరువు గ్రామపంచాయతీలో గ్రామాభివృద్ధి దిశగా మరో ముందడుగు పడింది. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నూతనంగా బాధ్యతలు చేపట్టిన సర్పంచ్ బచ్చలకూరి శ్రీను గ్రామపంచాయతీ కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. గ్రామపంచాయతీ కేంద్రంలో ఏర్పాటు చేసిన హైమాస్ట్ దీపాన్ని శుక్రవారం కొబ్బరికాయ కొట్టి సర్పంచ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడమే తమ లక్ష్యమని తెలిపారు. ప్రజలకు భద్రతతో పాటు సౌకర్యాలు కల్పించడమే ఉద్దేశమన్నారు. ఇటీవల గ్రామంలోని ప్రధాన వీధులు, బజార్ ప్రాంతాలు, నివాస ప్రాంతాల్లో సుమారు 400 కొత్త వీధి దీపాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. దీని ద్వారా రాత్రి వేళల్లో వెలుగు పెరగడంతో పాటు ప్రజలకు మరింత భద్రత కలుగుతుందని గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని కరెంటు స్తంభాలు ఎక్కి వీధి దీపాలను ఏర్పాటు చేశారు. గ్రామంలో సౌకర్యాలు పెరుగుతుండటంతో గ్రామస్తులు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. దృశ్యం: సర్పంచ్ ఆదేశాల మేరకు కరెంటు స్తంభాలు ఎక్కి వీధి దీపాలు ఏర్పాటు చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది.

## శివంపేట సర్పంచ్ జిల్లా సర్పంచుల పోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నిక!

రాజి పేట వెంకటేశ్వర్ ముదిరాజ్!!



**అక్షర విజేత, శివంపేట :** మెదక్ జిల్లాలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర సర్పంచుల సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు చక్కటి వెంకటేష్ యాదవ్ అధ్యక్షతన కార్యవర్గ సమావేశం ఏర్పాటు చేశారు ఈ సమావేశంలో శివంపేట సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ ను మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైనారు. ముఖ్య అతిథులుగా మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు గౌడ్, జిల్లా గ్రంథలయ సంస్థ చైర్మన్ చిలుమూల సువాసిని రెడ్డి, మల్కాజ్గిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు, జిల్లా సర్పంచుల పోరం మాజీ అధ్యక్షులు మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరైనారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ గ్రామాల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు అని రాజి పేట వెంకటేశ్వర్ అన్నారు.

## కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** కంటోన్మెంట్ నియోజకవర్గం ఒకటో వార్డు అధ్యక్షుడు కొమ్మగోని మారుతీ గౌడ్‌తో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు సదానంద్, నారాయణ్ రాజు కలిసి పైట్‌లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ గణేష్ ని శాలువాతో సత్కరించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. కొత్త సంవత్సరంలో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, అభివృద్ధి పనులు మరింత వేగంగా సాగాలని ఆకాంక్షంచారు. ఎమ్మెల్యే శ్రీ గణేష్ తనను కలిసిన నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతూ, నూతన సంవత్సరంలో ప్రజా సంక్షమం, అభివృద్ధి కార్యక్రమాల అమలుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు.

## ప్రజా సమస్యలకు విలీనమే పరిష్కారం..



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** సికింద్రాబాద్ కంటోన్మెంట్ అభివృద్ధిలో వెనుకబడడానికి కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని ఎమ్మెల్యే శ్రీగణేష్ మండిపడ్డారు. కంటోన్మెంట్ కష్టాలపై అసెంబ్లీ వేదికగా గలం విప్పారు. అసెంబ్లీలో కీలక అంశాలను ప్రస్తావించారు. కేంద్రం నుంచి నిధులు రాక, సర్వీస్ ఛార్జీలు అందక కంటోన్మెంట్ బోర్డు పారిశుద్ధ్యం, తాగునీరు వంటి కనీస పనులు ముందుకు సాగడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. స్థానిక ప్రజల సమస్యలకు విలీనం ఒక్కటే మార్గం అని స్పష్టం చేశారు.ఇటీవల 20 మున్సిపాలిటీలను జిహెచ్‌ఎంసి లో కలిపినట్లే, కంటోన్మెంట్ బోర్డును తక్షణమే విలీనం చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా కేంద్రంతో మాట్లాడి విలీన ప్రక్రియను పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు.

## సీఎం కప్ 2025 సన్నాహాక సమావేశం



**అక్షర విజేత, గణపురం:** భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, జిల్లా అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ హెల్ విజయలక్ష్మఅధ్యక్షతన జిల్లాస్థాయి సీఎం కప్ నిర్వహణ మరియు టార్చ్ ర్యాలీ నిర్వహణ గురించి సమావేశంనిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో అన్ని మండల ఎంపీడీవోలు,ఎంఈఓ, లు జిల్లాలోని అందరు పిడి , పిటిలు హాజరైనారు. త్వరలో జరగబోయే చీఫ్ మినిస్టర్ కం 2025 ను జిల్లాలో గ్రామస్థాయి నుండి క్లస్టర్ స్థాయి మండల స్థాయి, అసెంబ్లీ కాన్స్టెన్సీ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి లలో జరిగే వివిధ రకాల క్రీడా పోటీల నిర్వహణ కోసం సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈనెల 8 ,9వ తేదీలలో జిల్లా లోని అన్ని మండలాలలో టార్చ్ ర్యాలీని నిర్వహించడం జరుగుతుంది. కావున క్రీడాకారులు యువత అధికారులు ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా జిల్లా కలెక్టర్ కోరారు. అదేవిధంగా గ్రామస్థాయి క్లస్టర్ స్థాయి మండల స్థాయి క్రీడా పోటీలలో పాల్గొని క్రీడాకారులు విద్యార్థిని విద్యార్థులు యువత తప్పనిసరిగా ఒఒఒ.యఫ్ర్త్.వశ్రీఖఅస్త్రుఖుఋ.స్త్రశీజ.ఱఅ లో ఆన్లైన్ లో రిజిస్టర్ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి ఎం రాజేందర్, డిపిఆర్ఓ, కార్యాలయ సిబ్బంది శివ సాగర్, తదితరులు పాల్గొన్నారు.

## ఉరివేసుకొని భర్త భార్య ఆత్మహత్య



**అమీన్ పూర్ అక్షర విజేత :** కుటుంబ కలహాల నేపద్యంలో భర్త బాగా మృతి చెందిన సంఘటన అమీర్పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే అల్లాపూర్ చిన్న తండాలో నివాసం ఉంటూ ధోబి 10 నీ వృత్తిగా చేసుకుంటూ తన సొంత ఇంటిలో జీవనం కొనసాగిస్తున్నారు. లాల్ శేఖర్ వయసు 32 సంవత్సరాలు భార్య అనూషతో పాటు కలిసి గత రెండు సంవత్సరాలు నుండి ఐలాపూర్ చిన్న తండాలో నివాసం ఉంటున్నారు. భార్యాభర్తల మధ్య కుటుంబ విషయాలపై తరచుగా గొడవలు జరుగుతుండగా ఈనెల 4వ తేదీన భార్య అనూష తన తల్లిదండ్రుల ఇంటికి వెళ్ళింది. అనుష తన తల్లిదండ్రుల ఇంటిలో గదిలో సీలింగ్ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య విషయం తెలుసుకున్న భర్త అక్కడికి వెళ్లి డోర్ పగలగొట్టి లోపలికి వెళ్లి చూడండి బాధ చీరతో ఉరివేసుకొని ఉన్నట్లు గమనించాడు. ఈ దృశ్యం చూసి భయ భయాందోళనకు గురైన భర్త అక్కడనుండి తనకు ఏం జరుగుతుందని భయంతో తన సొంత ఇంటికి వెళ్లి తన ఇంటిలో సినీ ఫ్లాన్ కు చీర కబురు వేసుకొని ఆత్మహత్య చేసుకుని మృతి చెందినట్లు సమాచారం. ఈ సంఘంపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు వృద్ధుల శవాలను పోస్టుమార్టం ప్రభుత్వాసుపత్రికి తరలించారు.

# లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు







జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్.

**అక్షర విజేత ఖమ్మం:** లైంగిక వేధింపుల నిరోధక చట్టం కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పోష్ యాక్ట్ 2013 పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ లు డాక్టర్ పిఅబశ్రీశ్రీ. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లతో కలిసి పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ** లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 క్రింద పని ప్రదేశాలలో మహిళలను వేధింపులకు గురి చేయడం నేరం క్రింద పరిగణించాలని తెలిపారు. 10 మంది కంటే ఎక్కువ సిబ్బంది పని చేసే కార్యాలయాల్లో అంతర్గత ఫిర్యాదుల కమిటీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అంతర్గత ఫిర్యాదుల కమిటీలో 50 శాతం మహిళలు ఉండాలని అన్నారు. 10 మంది కంటే తక్కువ సిబ్బంది ఉన్న కార్యాలయాల్లో ఏదైనా ఇబ్బందులు ఎదురైతే కలెక్టరేట్ ఆధ్వర్యంలోని కమిటీకి ఫిర్యాదు చేయాలని అన్నారు. ప్రభుత్వ కార్యాలయాలలో కాకుండా ఫ్యాక్టరిలు, వాణిజ్య సంస్థలు, ప్రైవేట్ సంస్థలలో అంతర్గత ఫిర్యాదు కమీటీలను నెల రోజుల లోపు ఏర్పాటు చేయాలని, లేని పక్షంలో 50 వేల రూపాయల జరిమానా విధించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. చిల్డ్రన్ హోమ్ లో ఉండే అనాథ పిల్లలకు సంబంధిత కుల ధృవీకరణ పత్రం, ఆధార్ కార్డు, బర్త్ సర్టిఫిట్, ఆరోగ్యశ్రీ కార్డు ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. అనంతరం జిల్లా అధికారులతో కలిసి లైంగిక వేధింపుల నిరోధక చట్టం 2013 కు సంబంధించిన గోడ ప్రతులను జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా సంక్షమ అధికారిణి వి. విజేత, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ. శ్రీనివాసరావు, డి.హెచ్.ఈ.డబ్ల్యూ సమ్రీన్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# పూర్వ విద్యార్థుల అపూర్వ కలయిక





**అక్షర విజేత ఎర్రుపాలెం :** చిన్ననాటి స్నేహితులు 1965 బ్యాచ్ భీమవరం పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థుల సమ్మేళనం సోమవారం ఘనంగా నిర్వహించనున్నారు. ఎర్రుపాలెం మండలం భీమవరం టీఎస్ పాఠశాలలో 1965 నుండి2010 వరకు పాఠశాలలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థులు సుమారు 290మంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతంగా జరుపుకున్నారు. పూర్వ విద్యార్థుల వయస్సు65 నుండి70 సంవత్సరాల పైబడి నప్పటికీ బాల్య స్నేహితులను కలుసుకునేందుకు ఆనాటి జ్ఞాపకాలను, పాఠశాలలో జరిగిన వింతలు విశేషాలను ఉత్సాహంగా పంచుకునేందుకు వయసు ఆటంకం కాదని నిరూపించారు. తమకు విద్యాబోధన చేసిన గురువులు డి సత్యనారాయణ, ఎస్ ఎంకమ్మ, శ్రీ మన్నారాయణ, ఎం నీలం అజయ్ కిరణ్ను ఆహ్వానించి గురుపూజ చేసి ఘనంగా సన్మానించుకొని వారి ఆశీస్సులు అందుకున్నారు. అనంతరం ఆటపాటలతో బాల్య స్నేహితుల జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ భావోద్వేగానికి గురయ్యారు. దుర్గరాజు కళ్యాణి , చెవిరెడ్డి పద్మ,అనుమలు ఉషా కిరణ్, సంక్రాంతి కోటేశ్వరమ్మ, నల్లూరి విజయలక్ష్మి, చలమల కోటేశ్వరమ్మ,ఈ కార్యక్రమానికి మూడు నెలలుగా ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రణాళిక తయారు చేసుకొని సమ్మేళన నిర్వహించడానికి సుధీర ప్రాంతాల వారిని కూడా ఎక్కడో ఉన్న స్నేహితులను రప్పించుకొని అందరూ ఉత్సాహంగా కలుసుకున్నారు. పాఠశాల విద్యా విలువలను బాల్య స్నేహితుల అనుబంధాన్ని, గురుశిష్యుల ప్రేమానురాగాలను జ్ఞప్తికి తెచ్చుకొని సంతోషం వ్యక్తం చేశారు. గొప్ప విశేషమేమిటంటే అందరూ మహిళలు అందునా 50 సంవత్సరాలు పైబడిన వారు సగానికి సగం మంది హాజరవ్వటం ఈ సమ్మేళన గొప్పతనమని భీమవరం గ్రామ చరిత్రలో ఇది ఒక ఆదర్శవంతమైన కార్యక్రమంగా నిలిసిపోతుందనటంలో అతిశయోక్తి కాదన్నారు. చివరగా అందరూ ఒకరినొకరిని ఆలింగనం చేసుకొని వీడలేనంటూ విడిపోతూ భారమైన మనసుతో వీడ్కోలు చెప్పుకున్నారు

# ఆటలతో ఆనందంగా జీవించాలి







రిటైర్డ్ ఉద్యోగుల కోసం ఇండోర్ గేమ్స్ ప్రాంగణాన్ని ప్రారంభించిన రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు.






**అక్షర విజేత ఖమ్మం:** రిటైర్డ్ ఉద్యోగుల ఆనందమయ జీవితం కోసం రిటైర్డ్ ఉద్యోగుల సంఘం జిల్లా శాఖ కార్యాలయంలో ప్రత్యేకించిన ఒక ఇండోర్ గేమ్స్ ప్రాంగణాన్ని సంఘ రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు తో కలిసి సీనియర్ మోస్ట్ సంఘ నాయకులు వేగినాటి లక్ష్మయ్య తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రిటైర్డ్ ఉద్యోగులు తమ జీవిత చరమాంకంలో వివిధ రకాల గేమ్స్ తో స్నేహితులతో కలిసి ఆనందమైన జీవితాన్ని గడపాలని అందుకు పెన్షనర్ల కోసం ప్రత్యేకించి వివిధ రకాల ఆటలు ఆడుకొనుటకు ఒక ప్రత్యేక ప్రాంగణాన్ని ప్రారంభించిన జిల్లా శాఖకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన జిల్లా అధ్యక్షులు ఎం సుబ్బయ్య ప్రధాన కార్యదర్శి తాళ్లూరి వేణు మాట్లాడుతూ జిల్లాలో పెన్షనర్ల కోసం మెట్ట మెదటిసారిగా ఒక ప్రత్యేక క్రీడా ప్రాంగణాన్ని నెహ్రూ నగర్ లోని జిల్లా కార్యాలయంలో ప్రారంభించడం ఆనందంగా ఉందని రిటైర్డ్ ఉద్యోగులంతా తమ విరామ సమయాన్ని ఆటపాటలతో మరియు ఇక్కడే ప్రత్యేకించినా గ్రంథలయాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. జనవరి 9న స్వర్ణ భారతి కళ్యాణమండపంలో పెన్షనర్స్ డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ కార్యక్రమంలో జిల్లా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు . పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.నగర మేయర్ పునుకొల్లు నీరజ జిల్లా కలెక్టర్ అనుదీప్ దుర్శెట్టి మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి ట్రెజరీ డిప్యూటీ డైరెక్టర్ వై శ్రీనివాస్ రెడ్డి జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జై ని మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ రామారావు మెడికల్ సూపరిండెంట్ నరేందర్ వెల్నెస్ సెంటర్ డాక్టర్ నారాయణ మూర్తి తో పాటు జేఏసీ సెక్రటరీ జనరల్ ఏలూరు శ్రీనివాసరావు పెన్షనర్స్ సీనియర్ నాయకులు రాష్ట్ర ఉపాధ్యక్షులు రావెళ్ల సీతారామయ్య రాష్ట్ర కార్యదర్శి పైడిపల్లి శరత్ బాబు తో పాటు ఇతర జిల్లాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నట్లు తెలిపారు.రిటైర్డ్ ఉద్యోగుల అక్రమ అరెస్టు ఖండన. 2024 మార్చి నుండి రిటైర్ అయిన పెన్షనర్లు తమ ఆర్థిక ప్రయోజనాలు విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఈరోజు వారు చలో అసెంబ్లీ కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా వందలాది మంది రిటైర్డ్ ఉద్యోగులను హైదరాబాదులో అరెస్టు చేసి వివిధ పోలీస్ స్టేషన్లో ఉంచారు. పెన్సిలర్ల అక్రమ అరెస్టులను సంఘం తీవ్రంగా ఖండిస్తుందని వెంటనే గత 20 నెలలుగా పెండింగ్లో ఉన్న బకాయిలను చెల్లించాలని హైకోర్టు తీర్పులను అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక కార్యదర్శి ఆర్ వెంకట్ నారాయణ కార్యదర్శి జనార్దన్ ఆర్గనైజింగ్ కార్యదర్శి ఉపేందర్ రావు ఉపాధ్యక్షులు దుర్గాదేవి సుగుణ రాజేంద్రన్ జానయ్య కాజా మొయినుద్దీన్ బసవరావు రమేష్ రాధాకృష్ణ నాగేశ్వరరావు తోపాటు ఖమ్మం నగర నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా సర్పంచుల పోరం ప్రధాన కార్యదర్శిగా ఎంపికైన శివంపేట సర్పంచ్ వెంకటేశ్వర్!

శుభాకాంక్షలు తెలిపిన పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు!!





**అక్షర విజేత, శివంపేట :** శివంపేట గ్రామ సర్పంచ్ రాజి పేట వెంకటేశ్వర్ మెదక్ జిల్లా సర్పంచ్ల ఫోరం ప్రధాన కార్యదర్శిగా ఎన్నికైన శుభ సందర్భంగా పబ్బా మహేష్ గుప్తా యువసేన సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పీఎంజి యువసేన సభ్యులు మాట్లాడుతూ ఆ భగవంతుని దయవల్ల ఉన్నత పదవులు రావాలని, నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో పబ్బ మహేష్ గుప్తా యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## గంగాపూర్ దేవాలయం రెబ్బెన జాతర ఏర్పాట్లను పరిశీలించిన ఎస్పీ నితికా పంత్





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ నితికా పంత్ ఐపీఎస్ రెబ్బాన మండలంలోని గంగాపూర్ దేవాలయంను సందర్శించి రానున్న జాతరను శాంతియుతంగా సాఫీగా నిర్వహించేందుకు చేపట్టిన ఏర్పాట్లను పరిశీలించారు ఈ సందర్భంగా ఎస్పీ దేవాలయ ప్రాంగణం మరియు పరిసర ప్రాంతాలను పరిశీలించి జాతర ఎక్కడ ఎలా విజయవంతంగా నిర్వహించాలనే విషయాలపై సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు గుంపుల నియంత్రణ ట్రాఫిక్ నిర్వహణ భద్రతా ఏర్పాట్లు అత్యవసర సేవలు భక్తులకు అవసరమైన సౌకర్యాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు ప్రవేశ మరియు నిష్క్రమణ మార్గాలు పార్కింగ్ ప్రాంతాలు ఊరేగింపు మార్గాలు సున్నిత ప్రాంతాలలో తగిన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవాలయ కమిటీతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకోవాలని తెలిపారు జాతరను శాంతియుతంగా క్రమబద్ధంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని ఎస్పీ నితికా పంత్ తెలిపారు పోలీసులకు సహకరించి సూచనలను పాటించడం ద్వారా జాతర విజయవంతానికి తోడ్పడాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో రెబ్బెన సిఐ సంజయ్ ఎస్సై వెంకటకృష్ణ మరియు ఆలయ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు



# చిన్న పత్రిక విలేకరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి



**అక్షర విజేత ఎర్రుపాలెం :** ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ఇంద్రమ్మ ఇళ్లవిషయంలో చిన్న పత్రిక విలేకరులకు కుండా వారి స్థితిగతులను బట్టి ఇందిరమ్మ ఇల్లు కేటాయించాలని యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు సోమవారం తాసిల్దార్ మన్నే ఉషాశారదకు వినతిపత్రం అందజేశారు. ఎర్రుపాలెం మండలంలోని వివిధ పత్రికల్లో పని చేస్తున్న చిన్న పత్రిక విలేకరులకు కూడా ఇండ్లు మంజూరు చేయాలని కొన్ని సామాజిక వర్గాలకు అక్రిడేషన్ ప్రామాణికంగా చూపకుండా బిపిఎల్ ప్రభుత్వం నియమ నిబంధనలు ప్రకారం వారికి అవకాశం కల్పించాలని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క దృష్టికి పంపాలని యాక్టివ్ ప్రెస్ క్లబ్ సభ్యులు మేకల రమేష్, వేల్పుల మొహంతు బాబు, సగ్గుర్తి ముత్యాలరావు, నంద్రురత్న కిషోర్, రాజవరపు శ్రీనివాసరావు తాసిల్దార్ మన్నే ఉషా శారద కు వినతిపత్రం అందజేశారు. అందుకు ఆమె స్పందిస్తూ మీ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీస్తుళ్తానని చెప్పారు

# ఖమ్మం బీ.ఆర్.ఎస్ పార్టీకి బిగ్ షాక్

మంత్రి తుమ్మల నాయకత్వానికి జై కొట్టిన కార్పొరేటర్లు

బీ.ఆర్.ఎస్ పార్టీ నుంచి 5 గురు మహిళా కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరిక.







**అక్షర విజేత ఖమ్మం:** మంత్రి తుమ్మల నాయకత్వంలో పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో గాంధీ భవన్ లో కాంగ్రెస్ పార్టీలో చేరిక. 12 వ డివిజన్ కార్పొరేటర్ చిరుమామిళ్ళ లక్ష్మ 25 వ డివిజన్ కార్పొరేటర్ గోళ్ల చంద్రకళ.32 వ డివిజన్ కార్పొరేటర్ దోనవన్ సరస్వతి 40.వ డివిజన్ కార్పొరేటర్ దాదే అమృతమ్మ.55 వ డివిజన్ కార్పొరేటర్ మోతారపు శ్రావణి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆధునిక ఖమ్మం రూపశిల్పి తుమ్మల నాగేశ్వరరావు గారి సమర్ధవంతమైన నాయకత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో ఖమ్మం నగరాన్ని ప్రగతి బాటలో నిలిపేందుకు కాంగ్రెస్ పార్టీలో చేరడం సంతోషంగా ఉంది.పార్టీ మారిన కార్పొరేటర్లు.

# అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ ఇవ్వని చేతగాని ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

పెన్షన్ పెంచుతామని 65 లక్షల మందిని మోసం చేసిన ఘనత రాష్ట్ర ప్రభుత్వానికే దక్కుతుంది




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** పెన్షన్ దారులకు తమకు వచ్చే పెన్షన్ ను అదనంగా పెంచుతామని మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ఒక్క అర్హులైన పెన్షన్ దారులకు పెన్షన్ అందించలేని నిస్సాహాయ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వమని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా సోమవారం అసెంబ్లీలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కటి కూడా అమలు చేయకపోగా ఆసరా పెన్షన్ దారులకు కూడా పెన్షన్ ఇవ్వక సుమారు 25 లక్షల మంది ఆసరా పెన్షన్ దారులు తమ కండ్లలో వత్తులు వేసుకొని ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లక్షల మంది పెన్షన్ దారులు ఉండగా వారికి అసలు రాష్ట్ర ప్రభుత్వం పెన్షన్ పెంచుతుందా లేదా అనే అనుమానం ప్రభుత్వంపై, ప్రజలకు కలుగుతుందని వారన్నారు. బీడీ కార్మికులు, వృద్ధాప్య పింఛన్దారులు, వికలాంగ పింఛన్ దారులు కాంగ్రెస్ అధికార పార్టీ పెన్షన్లను ఎప్పుడు పెంచుతుందోనని నిజామాబాద్ జిల్లా ప్రజలే కాకుండా, రాష్ట్రవ్యాప్తంగా పింఛన్ దారులు వేయికళ్లతో ఎదురుచూస్తున్నారన్నారు. వీలైనంత త్వరగా ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు పెన్షన్ దారులకు తమ పెన్షన్ ను పెంచి ఆదుకోవాలని అసెంబ్లీ సభాముఖంగా నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గం ఎమ్మెల్యే ధ న్ పాల్ సూర్యనారాయణ సభా దృష్టికి తీసుకువచ్చారు.

# పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్‌ను కలసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నేతలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, మేడ్చల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వజ్రేష్ యాదవ్, ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి సోమవారం పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నేతలు పీసీసీ అధ్యక్షుడికి శాలువా కప్పి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షమ కార్యక్రమాలపై సుదీర్ఘంగా చర్చించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు పేద ప్రజలకు ప్రత్యక్షంగా మేలు చేకూర్చేలా ఉన్నాయని, రానున్న రోజుల్లో కూడా ప్రజల సంక్షమమే లక్ష్యంగా మరిన్ని కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని వారు అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలకు అండగా నిలుస్తూ అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని ముందుకు తీసుళ్తుందని ఈ సందర్భంగా నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.

# రెబ్బెన పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన బి జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్...

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమురం భీం జిల్లా జిల్లా ఎస్పీ నితికా పంత్ సోమవారం రోజున రెబ్బెన పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు నమోదు చేసిన రికార్డులు పెండింగ్ కేసుల పురోగతి స్టేషన్ హాజరు రిజిస్టర్ స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు ఎస్పీ ఎస్‌హెచ్ఓ వెంకటకృష్ణ స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు అసాంఘిక కార్యకలాపాలు అక్రమ రవాణా మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు మహిళలు బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ పైటింగ్ ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిఅబశ్రీశ్రీపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ఎస్పీ వెంట రెబ్బెన సీఐ సంజయ్ ఉన్నారు

# హత్య కేసులోఒకరికి ఊరి శిక్ష....

నిజామాబాద్ మూడోఅదనపు జిల్లా సెషన్స్ జడ్జి దుర్గా ప్రసాద్



**తీర్పుఅక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** నిజామాబాద్ న్యాయస్థానం హత్య కేసులో ఒకరికి ఉరిశిక్ష విధిస్తూ సంచలన తీర్పు వెలువరించింది. ఏడాది ప్రారంభంలో జిల్లా మూడో అదనపుసెషన్స్ కోర్టు న్యాయమూర్తి దుర్గాప్రసాద్ 11 నెలల క్రితం జరిగిన మర్డర్ కేసు విషయంలో నిందితునుడికి ఉరిశిక్షఖరారు చేస్తూ తన తీర్పు వెలువరించారు.నిజామాబాద్ నగరంలో నాగారం బ్రాహ్మణ కాలోనికి చెందిన బైరగోని సతీష్ గౌడ్ కు హత్య కేసులో ఊరి శిక్ష విధిస్తూ నిజామాబాద్ మూడోఅదనపు జిల్లా సెషన్స్ జడ్జి దుర్గా ప్రసాద్ సోమవారం తీర్పు చెప్పారు. నాగారంప్రాంతానికి నివాసులైన కండెల సందీప్, బైరగోని సతీష్ గౌడ్ లు స్నేహితులు.16 ఫిబ్రవరి, 2025 న ఇద్దరు మద్యం సేవించారు. సందీప్ ఆటోలో ఇరువురుఇందల్వాయి మండలం చంద్రయాన్ పల్లి అటవీ ప్రాంతానికి వెళ్లారు. ఆటోను, డబ్బులు స్వాధీనంచేసుకున్న వెనుక నుండి సందీప్ ను నూకి వేసి సోయి తప్పిపోయిన అతనిపై కట్టెలు వేసితగలబెట్టి హత్య చేశాడని అభియోగాలు సతీష్ గౌడ్ పై కోర్టు నేర న్యాయ విచారణలో రుజువుఅయినట్లు నిర్ధారిస్తూ ఊరి శిక్ష కు ఖరారు చేశారు. సతీష్ గౌడ్ కు మరో రెండు నేరాలలో ఏడు, ఐదు సంవత్సరాలజైలు శిక్షలు విధించారు.

# లింగాయపల్లిలో పేకాట ఆడుతున్న ఐదుగురు అరెస్ట్ ఉ రూ.26,183 నగదు స్వాధీనం

జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాసరావు



**అక్షరవిజేత,పాపన్నపేట :** పేకాట ఆడుతున్న ఐదుగురిని అరెస్టు చేసి వారి దగ్గర నుండి రూ. 26 వేల 183 రూపాయల నగదును పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మెదక్ జిల్లా పాపన్నపేట మండలం లింగాయపల్లి గ్రామంలో పేకాట ఆడుతున్నారనే నమ్మదగిన సమాచారం మేరకు, జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాస రావు ఆదేశాల మేరకు టాస్క్ ఫోర్స్ పోలీసులు, పాపన్నపేట పోలీస్ సిబ్బంది కలిసి జూదంపై ఆకస్మిక దాడి నిర్వహించారు. ఈ దాడిలో ఐదుగురు వ్యక్తులను అరెస్ట్ చేశారు. జూదం ఆడుతున్న ప్రదేశం నుండి మొత్తం రూ.26,183/- నగదును స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నిందితులను సంబంధిత పోలీస్ స్టేషన్‌కు తరలించి, వారి పై చట్టపరమైన చర్యలు తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పరారైన నిందితులను త్వరలోనే పట్టుకుంటామని పేర్కొన్నారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ డి.వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ జిల్లాలో చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షంచేది లేదని, కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.పేకాట, బెట్టింగ్ వంటి కార్యకలాపాల వలన ఎన్నో కుటుంబాలు నష్టపోతున్నాయని, ముఖ్యంగా యువత తక్కువ సమయంలో ఎక్కువ డబ్బు సంపాదించాలనే ఆలోచనలతో చెడు మార్గాలను ఎంచుకుంటున్నారని పేర్కొన్నారు. కష్టపడనిదే ఏదీ ఊరికే రాదని, ప్రజలు కూడా ఇలాంటి సమాచారాన్ని వెంటనే పోలీసులకు అందించి సహకరించాలని ఎస్పీ కోరారు.

# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**అక్షర విజేత తాండూరం :** బషీరాబాద్ మండలం క్యాద్గిరా గ్రామనికి చెందిన ఇటీవల మృతి చెందిన మృతురాలి సిరేలి శాంతమ్మ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ సోమవారం బీవీజీ ఫౌండేషన్ చైర్మన్ బాలాజీ నర్సింగ్ హాస్పిటల్ అధినేత డాక్టర్ సంపత్ కుమార్ సహకారంతో వారి యొక్క అంతక్రియలకు ఆర్థిక సాయం గ్రామ సర్పంచ్ పి,జైపాల్ రెడ్డి చేతుల మీదగా ఆర్థిక సాయం అందజేశారు గ్రామ పెద్దలు, యువకులు తదితరులు పాల్గొన్నారు

# కలెక్టర్ వెంకటేష్ దోత్రేను కలిసిన డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కుమురంభీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రేను డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు ఈ సందర్భంగా జైనూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ కుడిమేత విశ్వనాథ్ తో కలిసి కలెక్టర్‌ను శాలువాతో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు జిల్లాలోని అటవి ప్రాంతాల్లో ఉన్న గ్రామాలకు మెరుగైన రహదారులు తాగునీరు విద్యుత్ తదితర మౌలిక వసతులు కల్పించాలని కలెక్టర్‌ను సుగుణక్క కోరారు అలాగే జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో ఈ నెల 11న జరగనున్న హైమన్ డార్ఫ్ ఢ బెట్టి ఎలిజబెత్ వర్ధంతి సభ ఏర్పాట్లపై చర్చించారు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం సహకరించాలని విజ్ఞప్తి చేశారు సుగుణక్క వెంట రాయి సెంటర్ సర్మేడి కుంరం దుందే రావు ఆత్రం దత్తు కుంరం గుణవంత్ రావు దోశీగ్రి ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# టీఎస్ యుటిఎఫ్ నూతన క్యాలెండర్ ఆవిష్కరణ






**అక్షర విజేత, తాండూరు :** బషీరాబాద్ మండలంలో సోమవారం టీఎస్ యుటిఎఫ్ 2006వ సంవత్సరం క్యాలెండర్ ను ఎంపీడీవో శ్యామ్, ఎంఈఓ, డి, రాములు, మరియు బషీరాబాద్ గ్రామ సర్పంచ్ ఎస్,వెంకటేష్ మారాజ్ చేతుల మీదగా ఆవిష్కరణ చేశారు. టీఎస్ యుటిఎఫ్ బషీరాబాద్ మండల శాఖ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొని సంఘం అభివృద్ధికి తోడ్పాటు అందించాలని సర్పంచుకు విజ్ఞప్తి చేశారు స్పందించిన సర్పంచ్ వెంకటేష్ మహారాజ్ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు ఎంఈఓ కార్యాలయంలో నూతన సర్పంచ్ ఎస్, వెంకటేష్ మహారాజ్ కు టీఎస్ యుటిఎఫ్ ఉపాధ్యాయ బృందం సన్మానించారు.ఈ కార్యక్రమంలో బషీరాబాద్ మండలం టీఎస్ యుటిఎఫ్ ప్రెసిడెంట్ రవి కుమార్, ప్రధాన కార్యదర్శి వెంకటప్ప, జిల్లా ఉపాధ్యక్షులు నర్సింలు,జిల్లా కార్యదర్శి జమున, కార్యదర్శి వెంకటయ్య, కార్యదర్శి ఎల్ ప్రకాష్. జిహెచ్ఎంలు హెచ్ఎంలు ఉపాధ్యాయులు వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహాకరించాలి

ముఖ్యమంత్రికి బహిరంగలేఖ రాసిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి



**అక్షరవిజేత, పాపన్నపేట :** గ్రామ పంచాయతీలకు ప్రత్యేక నిధులు విడుదల చేసి గ్రామాల అభివృద్ధికి సహకరించాలని మెదక్ మాజీ ఎమ్మెల్యే పట్లోళ్ల శశిధర్ రెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సోమవారం పాపన్నపేట మండలం యూసఫ్ పేట లోని ఆయన స్వగృహంలో స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత రెండేళ్ళుగా ప్రత్యేక అధికారుల పాలన లో గ్రామాలు కుంటుపడిపోయాయని, గ్రామాల లో త్రాగు నీరు, పారిశుధ్యం లోపం తో నూతనంగా సర్పంచు లు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నారని పేర్కొన్నారు. మేజర్ గ్రామ పంచాయతీ లకు రూ. 50లక్షలు, మైనర్ పంచాయతీలకు రూ.30లక్షలు, చిన్న పల్లె పంచాయతీలకు రూ. 20లక్షల రూపాయల చొప్పున ప్రత్యేక నిధులు విడుదల చేసి నూతన సర్పంచులతో గ్రామాల అభివృద్ధికి చేయూత అందించాలని శశిధర్ రెడ్డి కోరారు.

# కాప్రా సర్కిల్ లో పలు ఏరియాల్లో ట్రాన్స్ఫార్మర్ల వద్ద శుభ్రం చేయాలని ఆదేశించిన డిసి






**అక్షర విజేత, మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్లో స్వచ్ఛ సర్వేక్షన్ షెడ్యూల్లో భాగంగా ఎలక్ట్రికల్ ట్రాన్స్ఫార్మర్ల వద్ద పెరిగిన పిచ్చి మొక్కలు చెత్తాచెదారం రాళ్లు అన్ని శుభ్రం చేయవలసినదిగా ఆదేశించినందున ఈ క్రింద తెలిపిన ఏరియాల్లో శుభ్రం చేపించి క్లీన్ చేయించడం జరిగింది ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీహరి మరియు డి ఈ సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ రవి సానిటరీ సూపర్వైజర్ సుదర్శన్ జవాన్ రామకృష్ణ శ్రీనివాస్ ధర్మేందర్,ఎస్ ఎఫ్ ఏ లు మంజుల, కే.లక్ష్మ,అంజలి, వరలక్ష్మ మరియు శానిటేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

# కాగజ్ నగర్ లో తాళం వేసిన ఇంట్లో భారీ చోరీ



**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని సర్ సిల్క్ మార్కెట్ ఏరియాలో తాళం వేసిన ఇంట్లో గుర్తు తెలియని వ్యక్తులు భారీ చోరీకి పాల్పడ్డారు ఇంటి తాళాలు పగలగొట్టి సుమారు ఏడున్నర తులాల బంగారం ఒక కిలో వెండిని అపహరించ్చుళ్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని క్లూస్ టీంతో కలిసి విచారణ చేపట్టారు చోరీకి సంబంధించిన ఆధారాలను సేకరిస్తూ నిందితులను గుర్తించేందుకు దర్యాప్తు కొనసాగుతోంది

# నిర్లక్ష్యమే రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం

రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత





**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** రోడ్డు ప్రమాదాలను చాలా వరకు నివారించే అవకాశం ఉన్నప్పటికీ, నిర్లక్ష్యం కారణంగానే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని రంగారెడ్డి రీజియన్ మేనేజర్ శ్రీలత పేర్కొన్నారు. కంటోన్మెంట్ టైిట్ డిపోలో నిర్వహించిన రోడ్డు భద్రత వారోత్సవాల కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విధులకు సమయానికి హాజరై, ప్రశాంతమైన మనసుతో బాధ్యతగా విధులు నిర్వర్తిస్తే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని ఆమె ఆర్టీసీ సిబ్బందికి సూచించారు. డ్రైవర్లు, సిబ్బంది అప్రమత్తతతో పనిచేయడం ద్వారా ప్రయాణికుల ప్రాణాలను కాపాడవచ్చని అన్నారు. ఈ సందర్భంగా విధి నిర్వహణలో ప్రతిభ చూపిన టైిట్ డిపోకు చెందిన పలువురు డ్రైవర్లు, సిబ్బందిని ఆమె శాలువాలతో సన్మానించి నగదు పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి నార్త్ జోన్ అడిషనల్ డిసిపి వేణుగోపాల్ రెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ శంకర్ రాజు, ఆర్టీసీ విజిలెన్స్ ఏసిపి జానకి రామారావు లు హాజరై ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. సమయస్ఫూర్తితో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలను నివారించడం సాధ్యమని తెలిపారు. నార్త్ జోన్ పరిధిలో ట్రాఫిక్ సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకుంటామని వెల్లడించారు. ముఖ్యంగా జాతీయ రహదారి మధ్యలో ఉన్న చెట్లను ఇతర ప్రాంతాలకు తరలించి నాటడం ద్వారా ట్రాఫిక్ ఆటంకాలు తగ్గించినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో ట్రాఫిక్ ఇబ్బందులు లేకుండా పోలీసుల పూర్తి సహకారం అందిస్తామని, ఆర్టీసీ సిబ్బంది కూడా పోలీసులతో సమన్వయంతో పనిచేస్తే ప్రమాదాల నివారణతో పాటు రాకపోకలు సజావుగా సాగుతాయని సూచించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ నాయక్, ఫ్రైట్ డిపో సీఐ అశ్విని, ఆర్టీసీ డ్రైవర్లు, డిపో సిబ్బంది, కార్మికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాప్రా మైఫిల్ హౌమ్స్ లో పర్యటించిన ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే శెట్టి ప్రసాద్





**అక్షర విజేత మేడ్చల్ కాప్రా :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని ఏఎస్ రావు నగర్ డివిజన్ మైఫిల్ హౌమ్స్ కాలనీ అధ్యక్షులు నర్సారెడ్డి కాలనీ జనరల్ సెక్రటరీ కొండల్ రెడ్డి పిలుపుమేరకు మై ఫీల్ హౌమ్స్ కి వెళ్లి వారి కాలనీ సమస్యలు తెలుసుకున్న కే శెట్టి ప్రసాద్ ఏఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అలాగే జై జవాన్ కాలనీ వైస్ ప్రెసిడెంట్ జి ఎస్ ఎన్ రావు కి సర్జరీ జరిగిందని తెలుసుకొని వారి ఇంటికి వెళ్లి పరామర్శించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఏ ఎస్ రావు నగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సాహెబ్ సలీం గారు రెహమతుల్ల వారియర్ జానీ భాష ముత్తు దస్తగిరి పి ఎస్ నారాయణ జె వి రామయ్య ప్రభాకర్ ప్రభాస్ ఇంకా ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

## మానవ సేవయే మాధవసేవ

నాలుగవ డివిజన్ కార్పొరేటర్ దండా జ్యోతి రెడ్డి.





**అక్షర విజేత ఖమ్మం:** భగీరథ పైపులు రిపేర్ చేస్తున్న సమయంలో నీరు లేక ఇబ్బందులు పడుతున్న రాజీవ్ గుట్ట ప్రజలకు తాగునీరు అందించేందుకు మంచి నీటి టాంకర్ ఏర్పాటు చేసి నీటిని సరఫరా చేయనైనదిమన 4 వ డివిజన్ అభివృద్ధి కోసం సమస్య లు పరిష్కారానికి ఇరవై నాలుగు గంటలు అందుబాటులో ఉంటూ మీరు అభిమానించే నాయకుడి గా సేవలు అందిస్తూ మానవసేవ,మాధవసేవ కై జీవితాన్ని అంకితం చేస్తున్న కార్పొరేటర్ ప్రజల తో మీ 4 వ డివిజన్ ఖమ్మం.

## రోడ్డు భద్రత మాషోత్సవాల్లో భాగంగా రెబ్బెన మండల ఆటో యూనియన్ కు సూచనలు





**అక్షర విజేత అదిలాబాద్ ప్రతినిధి:-** కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలంలో సోమవారం రోడ్డు భద్రత మాసోస్తవాల్లో భాగంగా ఆటో డ్రైవర్లకు తగు సూచనలు చేసిన ఆర్టిఏ సిబ్బంది. ప్లే కార్డ్స్, పోస్టర్లతో వేగవంతమైన డ్రైవింగ్ వల్ల జరిగే నష్టాలను డ్రైవర్లకు వివరించారు ఈ కార్యక్రమంలో రాజశేఖర్ ఏ ఎం బి ఐ సంజయ్ హెూంగార్డ్ సంతోష్ తోపాటు రెబ్బెన మండల ఆటో యూనియన్ సభ్యులు డ్రైవర్లు పాల్గొన్నారు

## ఫతేనగర్ డివిజన్‌లో ఉచిత కంటి పరీక్ష శిబిరం



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో:** ఫతేనగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి పరీక్ష క్యాంపును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను అభినందిస్తూ, ఇటువంటి సేవా కార్యక్రమాలు తరచుగా నిర్వహించడం వల్ల పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని అన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాల ద్వారా పార్టీకి కూడా మంచి పేరు, ఆదరణ లభిస్తుందని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ప్రజాసేవే లక్ష్యంగా పనిచేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కే. రమేష్, హమీద్, అరుణ్, వినయ్, నవాబ్, వరహాల స్వామి, జహంగీర్, దినేష్ కుమార్, గంధం రాజు, రమాదేవి తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ప్రజావాణిలో దరఖాస్తుల వెల్లువ

జాప్యం జరగకుండా వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి ఆదేశాలు..





**అక్షర విజేత,మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టరేట్ :** మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్లో ప్రజావాణిలో స్వీకరించిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు అందజేస్తూ జాప్యం లేకుండా సత్వరమే అర్జీలను పరిశీలించి పరిష్కరించాలని మేడ్చల్ మల్కాజిగిరి అదనపు జిల్లా కలెక్టరు విజయేందర్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి డిఆర్ఓ హరిప్రియతో కలిసి అదనపు కలెక్టర్లు, 109 దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టరు మాట్లాడుతూ ఎంతో వ్యయ, ప్రయాసలకోర్చుకొని వారి సమస్యలను పరిష్కరిస్తామనే నమ్మకంతో ప్రజలు మన వద్దకు వస్తారని, వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత మనందరి పైన ఉన్నదని అన్నారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని దరఖాస్తుల పరిశీలనలో ఏలాంటి జాప్యం లేకుండా చూడాలని అదనపు కలెక్టరు అన్నారు. అదేవిధంగా తిరస్కరించే దరఖాస్తుల గురించి తిరస్కరణకు గల కారణాలను తప్పనిసరిగా వివరంగా అర్జీదారులకు తెలియజేయాలని అధికారులకు సూచించారు. స్వీకరించిన దరఖాస్తులపై తీసుకున్న చర్యల వివరాలను ఆన్ లైన్ లో వెంట వెంట నమోదు చేయాలని సంబంధిత అధికారులకు అదనపు కలెక్టరు సూచించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పార్కీ బస్తీ సమస్యలకు శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు



**అక్షర విజేత, హైదరాబాద్ బ్యూరో :** కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఆదేశాల మేరకు 150 డివిజన్ కాంగ్రెస్ నాయకుడు సంతోష్ యాదవ్ పార్కీ బస్తీని సందర్శించి జరుగుతున్న రోడ్డు పనులు, డ్రైనేజ్ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా పనుల నాణ్యతపై అధికారులకు, కాంట్రాక్టర్లకు అవసరమైన సూచనలు చేశారు. స్థానిక ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పనులు వేగంగా, ప్రమాణాల ప్రకారం పూర్తి చేయాలని ఆదేశించారు. డ్రైనేజ్ సమస్యల వల్ల ఇబ్బందులు ఎదురుకాకుండా శాశ్వత పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే శ్రీ గణేష్ ఎప్పుడూ కట్టుబడి ఉన్నారని, కంటోన్మెంట్ నియోజకవర్గంలో అభివృద్ధి పనులు నిరంతరంగా కొనసాగుతాయని సంతోష్ యాదవ్ పేర్కొన్నారు.

## రెబ్బెన పోలీస్ స్టేషన్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్

శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి

పోలీస్ అధికారులు సిబ్బంది విధి నిర్వహణలో ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ సూచన



**అక్షర విజేత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా బ్యూరో చీఫ్:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ నితికా పంత్ ఐపీఎస్ సోమవారం రోజు రెబ్బెన పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలు, నమోదు చేసిన రికార్డులు, పెండింగ్ కేసుల పురోగతి, స్టేషన్ హాజరు రిజిస్టర్, స్టేషన్ శుభ్రత తదితర విభాగాలను పరిశీలించారు. ఎస్పీ ,ఎస్‌హెచ్ఓ వెంకటకృష్ణ, స్టేషన్ సిబ్బందితో సమావేశమై పలు సూచనలు చేశారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రతి పోలీసు సిబ్బందీ ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని, గ్రామాల్లో చట్టవ్యతిరేకచర్యలు, అసాంఘిక కార్యకలాపాలు, అక్రమ రవాణా, మాదకద్రవ్యాలపై దృష్టి సారించాలని ఆదేశించారు. స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదిదారుడితో, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని అన్నారు. మహిళలు, బాలికల భద్రతకు సంబంధించిన కేసుల్లో ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని, లా అండ్ ఆర్డర్ విషయంలో రాత్రిపూట పర్యవేక్షణ, పైటింగ్, ప్యాట్రోలింగ్‌ను కచ్చితంగా కొనసాగించాలని సూచించారు. ప్రజాభద్రతకు విఘాతం కలిగించే వారిఅబశ్రీశ్రీపై కఠినంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు

## మేడారం జాతర నేపథ్యంలో రహదారి ఆక్రమణ దుకాణాల తొలగింపు

ఎస్పీ, కలెక్టర్ సమన్వయ చర్యలు







**అక్షర విజేత,ములుగు జిల్లా ప్రతినిధి :** మేడారం సమ్మక్కఉసారలమ్మ జాతర సందర్భంగా భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, రహదారిలో రోడ్ ఆక్రమణ చేసి ఏర్పాటు చేసిన దుకాణాలను రహదారి నుంచి 12 అడుగుల దూరంలో తమ అసలు( నిర్ణీత) స్థానాలకు వెనక్కి మార్చే కార్యక్రమాన్ని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఐఏఎస్ జిల్లా పోలీసు అధికారి కేకన్ సుధీర్ రామనాథ్ ఐపీఎస్ లు చేపట్టారు.అధికారులు వ్యాపారులతో సౌమ్యంగా, మర్యాదపూర్వకంగా మాట్లాడి, మేడారం జాతర సమయంలో ఏర్పడే విపరీతమైన జనాన్ని దృష్టిలో ఉంచుకొని ఈ చర్యలు చేపడుతున్నామని వివరించారు.భక్తుల సురక్షత రాకపోకలు, వాహనాల సాఫీగా నడిచేలా, భక్తులు పెద్ద సంఖ్యలో ఉన్నందున సాఫీగా నడిచేలా ఉండేందుకే ఈ చర్యలు తీసుకున్నామని తెలియజేశారు.వ్యాపారులు అధికారుల సూచనలను అర్థం చేసుకొని సహకరించడంతో రహదారి విస్తరణ సక్రమంగా జరిగి,భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మార్గం సుగమమైంది.దీనిపై ఎస్ పి స్థానిక పోలీస్ అధికారులకు రోడ్డు ఆక్రమణకు గురికాకుండా నిరంతరం తనిఖీ చేసేలాగున చర్యలు చేపడుతూ ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు.

## కాప్రా జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో అరుంధతి నగర్ లో అవగాహన సదస్సు





**అక్షర విజేత కాప్రా జవహర్ నగర్ నగర్ :** మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాప్రా సర్కిల్ పరిధిలోని జవహర్ నగర్ అరుంధతి నగర్ లో సి డి ఈ డబ్ల్యూ కుషాయిగూడ మరియు జవహర్ నగర్ పోలీస్ ఆధ్వర్యంలో కౌన్సిలింగ్ చేయడం జరిగింది .ఈ కౌన్సిలింగ్లో భాగంగా సిడిఈ డబ్ల్యూ , ఇన్స్పెక్టర్ సైదయ్యా మరియు అడ్మిన్ ఎస్సై రాము మరియు విమెన్ ఎస్సై మమత మరియు సిబ్బంది పాల్గొనడం జరిగింది. ఈ అవగాహన కార్యక్రమంలో వారు పెళ్లయిన తర్వాత భార్యాభర్తలు ఏ విధంగా ఉండాలి భార్యాభర్తలు గొడవ పట్నం గొడవ పడిన తర్వాత కేసులు పెట్టి దూరంగా ఉండొద్దని వారికి అవగాహన కల్పించడం జరిగింది. అదేవిధంగా అరుంధతి నగర్ లో ఏరియా డామినేషన్ నిర్వహించి అక్కడ కిరాయికి ఉంటున్న వారి ఆధార్ కార్డ్ చెక్ చేసి అదే విధంగా ఇంటి ఓనర్లకి గుర్తుతెలియని వ్యక్తులకు ఇల్లు ఇవ్వరాదు అని మొత్తం చెక్ చేసిన తర్వాతనే ఇల్లు రెంటుకు ఇవ్వాలని అనుమానాస్పద వ్యక్తులు ఉంటే పోలీస్ స్టేషన్ కి తెలియజేయాలని చెప్పి వారికి సూచనలు ఇవ్వడం జరిగింది.

## జిఎస్టి విధానం అమల్లోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతి గణనీయంగా పెరిగింది

ధన్ పాల్ సూర్యనారాయణ గుప్తా




**అక్షర విజేత, నిజామాబాద్ ప్రతినిధి :** దేశవ్యాప్తంగా కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్రాల ఆర్థిక పురోగతిలో గణనీయంగా మార్పు వచ్చిందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా జిఎస్టి విధానం అమల్లోకి వచ్చిన తర్వాత నిత్యావసర సరుకులు కానీ, ఫోర్ వీలర్ వాహనాలపై జిఎస్టి విధానం వల్ల సుమారు లక్ష రూపాయల వరకు తగ్గింపు ధర వచ్చిందని ఇందుకు సాధారణ మధ్య తరగతి కుటుంబంలో ప్రజలు ఎంతగానో ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. ప్రపంచంలోనే ఆర్థిక వ్యవస్థలో భారతదేశం మూడో స్థానంలో నిలిచిందని ఆయన అన్నారు. అందుకని నిత్యావసర సరుకుల ధరల తగ్గింపుతో మధ్య తరగతి కుటుంబాలు దసరా, దీపావళి పండగలు ఎంతో సంతోషంగా జరుపుకున్నారని అన్నారు.

